# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

ఆదివారం 30, జులై, 2023 | 16 పేజీలు


## అభివృద్ధిలో తెలంగాణే దేశంలో నెంబర్‌వన్



16లో.. మంత్రి ఎర్రబెల్లి

# భద్రకాళి చెరువుకు గండి



2 లో..

### లోతట్టు కాలనీలకు పొంచివున్న గండం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గత ఏడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు శనివారం ఉదయం. వరంగల్ భద్రకాళి చెరువు కట్ట తెగడంతో భారీగా నీరు లోతట్టు ప్రాంతాలకు చేరుతుంది. ఈ చెరువు ప్రాంత పరిధిలోని పోతననగర్ కట్టకు గండి పడటంతో పోతననగర్, సరస్వతినగర్, జ్ఞాన సరస్వతి ఆలయంతో పాటు చుట్టుపక్కల కాలనీలు నీటమునుగుతున్నాయి.

# రామప్ప, మారేడుగొండ చెరువు ఆయకట్టు రైతుల కన్నీటి వ్యధ



వివరాలు 2 లో..

- నీట మునిగిన వరినార్లు, కొట్టుకుపోయిన వరినాట్లు
- తిరిగి మొదటి కొచ్చిన వ్యవసాయ పనులు
- నష్టపోయిన రామప్ప, మారేడుగొండ రైతులు
- వందలాది ఎకరాల్లో కొట్టుకుపోయిన వరినాట్లు

**ములుగు, జూలై 29, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరినార్లు నీట మునిగిపోవడంతో ముందుగా వేసిన వరినాట్లు కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత వారం రోజులుగా కురిసిన అతిభారీ వర్షాలకు రామప్ప చెరువు నిండి మత్తడి పడటం, బూర్గుపేట శివారులోని మారేడుగొండ చెరువుకు గండ్లు పడి వరద నీటి ఉధృతికి పొలాలు కొట్టుకుపోయి, ఇసుక మేటలు వేసి నష్టపోయారు. వరద నీటి కారణంగా అటు రామప్ప ఇటు మారేడుగొండ చెరువు ఆయకట్టు పరిధిలో రైతులు పోసుకున్న వరినార్లు నీట మునగటం, ఇసుకమేటలు పెట్టడంతో వరినారు కుళ్లిపోయింది.

# నూతన బ్రిడ్జి నిర్మాణమే రైతులను ముంచిందా!

- ఎత్తు తక్కువ నిర్మాణం రైతుల పాలిట శాపమా?
- కోట్లాది రూపాయల మిర్చి విత్తనాలు, నారు వాగుపాలు
- అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమా?



2 లో..

**మంగపేట ప్రభాతవార్త:** మంగపేట మండలంలోని గౌరారం వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జి రైతుల పాలిట శాపంగా మారింది. ఈవాగుపై బ్రిడ్జి నిర్మాణం వల్ల మంగపేట మండలంలోని రైతులు సుమారు 1కోటికి పైగా నష్ట పోయారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గౌరారం వాగు ప్రక్కనే రైతులు నాటుకున్న మిర్చి విత్తనాలు వరద నీటి మునిగి పోయి మట్టి మేటలు వేశాయి దీనితో రైతులు నాటిన మిర్చి విత్తనాలు, నారు పనికి రాకుండా పోయాయి.






భారీ వర్షాలతో ములుగు, భూపాలపల్లి జిల్లాలకు

# అపార నష్టం

- జంపన్నవాగు ఉధృతితో కొండాయిలో 8 మంది మృతి విషాదకరం
- ఆస్తి, పంట నష్టం అంచనా వేసి తక్షణమే సహాయం అందిస్తాం
- రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తాం
- అధికారులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారు
- మంత్రి సత్యవతి రాథోడ్

2 లో..



## పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



16లో..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి** వరదల కారణంగా మోరంచపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం మోరంచపల్లి గ్రామంలో కలెక్టర్, ఎమ్మెల్యే గండ్రతో కలిసి పర్యటించి గ్రామంలో చేపట్టిన సుదపాయాలను పరిశీలించారు.

# భద్రకాళి చెరువుకు గండి



(మొదటి పేజీ తరువాయి..)

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గురువారం నుంచి ప్రమాదకర స్థాయిలో చెరువు మత్తడి పోస్తుంది. శుక్రవారమే కట్ట పరిస్థితి ప్రమాదకరంగా ఉందని గుర్తించిన అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుడా పూర్తి నిర్లక్ష్యం వహించారని కాలనీవాసులు వాపోతున్నారు. దీని ఫలితంగా శనివారం మధ్యాహ్నం పోతననగర్‌వైపు కట్టకు భారీ గండి పడింది. ఫలితంగా పదుల సంఖ్యలో కాలనీలు, నీట మునిగే ప్రమాదం నెలకొందని గ్రహించి పోలీసులు అప్రమత్తమై హుతా హుటిన లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ మరికొంత మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఓరుగల్లును పాలించిన కాకతీయ రాజులు ఈ చెరువును నిర్మించగా ప్రస్తుతం నిర్వహణ బాధ్యతలను జీడబ్ల్యూఎంసి, ఇరిగేషన్ అధికారులు చూస్తున్నారు. భద్రకాళి చెరువు మొత్తం 700 ఎకరాల్లో విస్తరించి ఉందని 112 చదురపు కిలోమీటర్ల పరివాహక ప్రాంతాల నుండి ఈ చెరువుకు వరద నీరు వచ్చి చేరుతుంది. 688 ఎకరాల ఆయకట్టు ఉండగా, వరంగల్ నగర ప్రజలకు తాగునీటిని కూడా ఈ చెరువు నుండే అందజేస్తూ వస్తున్నారు. ఈ చెరువు 150 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటి నిల్వ సామర్థ్యం ఉందని గతంలో ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. ఇంత ప్రాముఖ్యమున్న చెరువు కట్టను బలోపేతం చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్న విమర్శలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా జీడబ్ల్యూఎంసి, ఇరిగేషన్ అధికారులు స్పందించి ప్రకృతి అందించిన వనరులను కాపాడి చెరువులు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నూతన బ్రిడ్జి నిర్మాణమే రైతులను ముంచిందా!

(మొదటి పేజీ తరువాయి..)

మంగపేట-భోరునర్సాపురం మధ్యలో ఉన్న గౌరారం వాగుపై గత సంవత్సరం 3.80కోట్లతో మీడియం లెవల్ బ్రిడ్జిని నిర్మించారు. అయితే ఈబ్రిడ్జి నిర్మాణం వల్ల భోరునర్సాపురం-మంగపేట రైతులకు, గ్రామస్తులకు చాలా ఉపయోగ పడుతుంది. అయితే నీటి ప్రవాహం తక్కుగా వెల్లే విధంగా బ్రిడ్జి నిర్మాణం జరిగింది. అదే రైతుల పాలిట శాపంగా మారింది. ఇటీవలె కురిసిన ఆరీ వర్షాలకు ఎగువ ప్రాంతాల్లో ఉన్న వర్షపు నీరు, వాగులో నుండి చెట్లు, చెత్త అంతా నీటిలో కొట్టుకు రావడంతో ఆబ్రిడ్జికి అడ్డుగా పడటంతో నీటి ప్రవాహం తక్కువగా వెళ్ళడంతో గౌరారం వాగు ఒక్క సారిగా కమ్ము రావడంతో అప్పటికే రైతులు పోసుకున్న మిర్చి నారుమళ్ళు వెనక్కి తన్నిన కమ్ముకు ఉనిగి పోయాయి, ఆప్రాంత మంతా కోతకు గురి కాగా కొంత మేర ఇసుక మేటలు వేయడంతో మిర్చి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. కోట్లాది రూపాయల మిర్చినారు నీట మునిగి పనికి రాకుండా పోయింది. అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది 3రోజులు ఎడతెరపి లేకుండా వర్షాలు కురిస్తే వాగును, బ్రిడ్జిని పరిశీలించారే కానీ బ్రిడ్జి వద్ద ఆగిపోయిన చెట్లను, చెత్తను తొలగించ లేదు తీరా నష్టం జరిగిన తర్వాత వచ్చి జేసీబీతో చెత్తను తొలగించారు అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. ఒక్క రోజు ముందు చెట్లను తొలగిస్తే తాము నష్టపోయేవారం కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈబ్రిడ్జి నిర్మాణమే మాకు శాపంగా మారిందని రైతులు పేర్కొంటున్నారు. బ్రిడ్జిని అంత తక్కువ ఎత్తులో ఏవిధంగా నిర్మించారని బ్రిడ్జిపై కనీసం రేయిలింగ్ ఏర్పాటు చేయలేదని గత రెండు నెలల క్రితం భోరునర్సాపురానికి చెందిన మోటర్ బైక్ మెకానిక్ నారా సందీప్ కారులో మంగపేట నుండి బ్రిడ్జి మీదుగా భోరునర్సాపురం వెళ్ళుతున్న క్రమంలో కారు అదుపుతప్పి వాగులో పడటంతో సందీప్ అక్కడిక్కడే మృతి చెందాడు రేయిలింగ్ ఉంటే సందీప్ మరణించే వాడు కాదని అప్పుడే ఈబ్రిడ్జిపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని సంబందిత అధికారులు బ్రిడ్జిపై రెయిలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





## భారీ వర్షాలతో ములుగు, భూపాలపల్లి జిల్లాలకు అపార నష్టం

ఏటూర్‌నాగారం, జూలై 29, ప్రభాతవార్త: భారీ వర్షాలతో ములుగు, భూపాలపల్లి జిల్లాలకు అపార నష్టం వాటిల్లిందని, జంపన్న వాగు ఉధృతితో కొండాయి గ్రామంలో 8 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్‌ను మరియు ముళ్ల కట్ట గోదావరి వరద పరిస్థితిని సమీక్షించి ఇరిగేషన్ సీఈ విజయ్ భాస్కర్‌ను వరద పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈ గోదావరి రెండవ ప్రమాద హెచ్చరికకు లోబడి ప్రవహిస్తుందని ఇంద్రావతి వరద నీటితో గోదావరి మరింత పెరగే అవకాశముందని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని జాతీయ రహదారి పునరుద్దరణకు సంబంధించి పూర్తి నివేధికలను సిద్దం చేయాలని రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పునరుద్దరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ముందడుగు వేసి లోకల్ డిస్ట్రిక్ రిలీఫ్ టీమ్‌ను తయారు చేశారని వారు కూడా వరదల సమయంలో కొంత మందిని కాపాడారని మంత్రి సత్యవతి రాథోడ్ ఈ ఈ సందర్భంగా ఎస్పీని అభినందించారు. అనంతరం దొడ్ల గ్రామంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులను మంత్రి అందజేశారు.అనంతరం మంత్రి అక్కడి నుండి ఎన్డీఆర్ఎఫ్ బృంధాలతో బోటులో జంపన్న వాగు దాటి కొండాయి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను సందర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని బరోసా కల్పించారు. ఈ సంఘటన అత్యంత బాధాకరమైనదన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఆస్తి నష్టం, పంట నష్టం అంచనా వేసి తక్షణమే ప్రభుత్వసాయం అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా హెలికాప్టర్‌లో ఆహారం,, మంచినీరు, మందులు, అందించామని తెలిపారు. వరద ముంపుకు గురైన అన్ని గ్రామాలలో శానిటేష్, హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శానిటేషన్ కోసం రాజమండ్రి నుండి సిబ్బందిని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులకు వరద ముంపు బాధితులకు సహాయం అందించాలని కోరారు. ఈ కారద్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్ కో చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి ప్రత్యేక అధికారి ఎస్. కృష్ణ ఆధిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఐటిడిఏ పీఓ అంకిత్, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సీఐ రాజు,ఎస్ఐ కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### రామప్ప, మారేడుగొండ చెరువు ఆయకట్టు

# రైతుల కన్నీటి వ్యధ

(మొదటి పేజీ తరువాయి..)

రైతులు వరినాట్లకు సిద్ధం చేసుకొని వరినాట్లు వేసేందుకు సన్నద్ధం కాగా వర్షాల కారణంగా నష్టాలపాలయ్యారు. కొంత మంది రైతులు మోటర్ల కింద, వర్షపు నీటికి ముందస్తుగా వరినాట్లు వేయగా అవి కొట్టుకుపోయాయి. వరినార్లు పోసిన రైతులు ఎకరానికి ఒక్కొక్క రైతు రూ. 8 వేల వరకు నష్టపోవడం, వరినాటు వేసిన రైతులు సుమారు రూ. 15 వేలు నష్టపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరినార్లు కుళ్లిపోవడం, ఇసుకమేటలు వేయడం కారణంగా తిరిగి రైతులు విత్తనాలు తీసుకువచ్చి మండెలు కట్టి వరినార్లు పోస్తున్నారు. ఇంత మొత్తంలో రైతులు నష్టపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. రైతులు పొలాల వద్ద ముందుగా నిల్వ ఉంచుకున్న ఎరువుల బస్తాలు నీట మునిగి కరిగిపోయాయి. మోరంచ వెంట ఉన్న వ్యవసాయ పంపుసెట్ల మోటర్లు, స్టార్టర్ల డబ్బాలు వరదకు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంబాలు విరిగిపోయి, సర్వీసు వైర్లు, విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దుక్కులు దున్నేందుకు పొలాల వద్ద ఉన్న ట్రాక్టర్లు వరద నీటిలో మునిగి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. వరిపొల్లాలో వరద నీటి ఉధృతికి పెద్ద ఎత్తున గండ్లు పడ్డాయి, వేలాది ఎకరాల్లో ఇసుకమేటలు పెట్టడంతో రైతులు ఆర్థికంగా నష్టాలపాలయ్యారు. కాగా మారేడుగొండ చెరువు కింద ఉన్న అంతరగాం రాజయ్యకు చెందిన వరినాటు పూర్తిగా కొట్టుకుపోయి ఇసుకమేరువ పెట్టాయని, ఒడ్లు, ఒరాలు కూడా లేకుండా పోయాయని తెలిపారు. అలాగే లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన గోగు సమ్మయ్య మాజీ సాగునీటి సంఘం చైర్మన్‌కు చెందిన 6 ఎకరాలు వరినాటు, మాజీ ఉపసర్పంచ్ నడిగట్టు సుదర్శన్‌కు చెందిన 2 ఎకరాల పొలంలోని వరినారు, పంట భూమిలో ఇసుకమేటలు పెట్టాయి. నక్క శంకర్ కౌలుదారు కు చెందిన పిండి బస్తాలు కొట్టుకుపోవడంతో పాటు ఇసుకమేటలు పెట్టాయి. రామప్ప ఆయకట్టు పరిధిలోని పదిరె మాధవరెడ్డికి చెందిన 12 ఎకరాల కోసం వరినాటు కొట్టుకుపోయింది. గట్టు శ్రీనివాస్ కౌలు రైతుకు చెందిన పంట 10 ఎకరాలు వరినాటు, 15 ఎకరాల్లో ఇసుకమేటలు వేసి వరినారు ఇసుకమేటలో పోవడం, 110 ఎరువుల బస్తాలు కొట్టుకొనిపోయాయి. తండ రమేష్‌కు చెందిన 5 ఎకరాల వరినాటు పూర్తిగా కొట్టుకుపోగా, 8 ఎకరాల వరినారు నీటమునిగి కుళ్లిపోయింది. పూంద్ర రాజు కౌలు రైతుకు చెందిన 8 ఎకరాల వరినాటు, బొల్లవేని రమేష్ 6 ఎకరాల వరినాటు వేయగా వరదల్లో కొట్టుకుపోయింది. పూంద్ర గోపాల్ రెడ్డికి చెందిన 16 ఎకరాల వరినాటు వరద నీటి ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయింది. 60 బస్తాల పండి బస్తాలు, రేకుల షెడ్డుతో పాటు ట్రాక్టర్ కూడా కొట్టుకుపోయింది. అలాగే గాజవేని రఘుకు చెందిన ట్రాక్టర్ నీటి మునిగి, పిండి బాస్తాలు కొట్టుకుపోయాయి. తీగల సంపత్ రావు కౌలు రైతుకు చెందిన వరినాటు సుమారు 2 ఎకరాలు కొట్టుకుపోయింది. బిక్కినేని సుజాత కు చెందిన 2 ఎకరాల్లో ఇసుకమేటలు వేసి వరినారు కొట్టుకుపోయింది. గాజర్ల సమ్మయ్యకు చెందిన 8 ఎకరాల వరినారు కొట్టుకుపోయింది. రాసమళ్ల కుమార్ కు చెందిన 2 ఎకరాలు, వేల్పుల రవిది 2 ఎకరాలు, గాజవేని రమేష్‌కు చెందిన మూడు ఎకరాలు వరినాటు కొట్టుకుపోయింది. చంద్రగిరి రాజయ్య కు చెందిన 4 ఎకరాలలో వరినారు పాడైపోగా, ఇసుకమేటలు వేసి నష్టాపోయాయి. పోలోజు స్వరూపకు చెందిన 1 ఎకరంలో వరినారు కొట్టుకుపోయి, ఇసుకమేటలు వేశాయి. దయ్యాల యాకయ్యకు చెందిన 2 ఎకరాల్లో వరినారు కొట్టుకుపోయి ఇసుకమేటలు వేసి గండ్లు పడ్డాయి. సంద్రపంపులోని తక్కళ్లపల్లి వెంకటేశ్వర్ రావుకు చెందిన 5 ఎకరాల వరినారు కొట్టుకుపోవడంతో పాటు ఇసుకమేటలు వేశాయి. కాసాని శ్రీహరి ఎనిమిది ఎకరాలు నాటువేయగా మూడేకరాలు పూర్తిగా కొట్టుకుపోయింది. బొద్దిరెడ్డి మహేందర్ రెడ్డి కౌలు రైతుకు చెందిన 4 ఎకరాలు, వరినాటు కొట్టుకుపోయింది. గోందు సారంగపాణికి చెందిన 8 ఎకరాల వరినాటు పూర్తిగా కొట్టుకుపోయింది. గోందు లక్ష్మీనారాయణకు చెందిన 7 ఎకరాలలో 4 ఎకరాలు వరినాటు, 3 ఎకరాలు వరినాటు కొట్టుపోయింది. ఎంపీటీసీ భాస్కర్‌కు చెందిన 9 ఎకరాల్లో వరినారు కొట్టుకుపోవడం, ట్రాక్టర్ మునిగిపోవడంతో పాటు మరికొంత మంది రైతుల కరంటు పంపుసెట్లు నీట మునిగి కొట్టుకుపోయాయి.



కొమ్మయబంధంలోని ఎంబటి సదయ్య కు 5 ఎకరాలు వరినారు కొట్టుకుపోవడం, నాటుకు తయారుచేసిన దుక్కి కొట్టుకుపోయి ఇసుకమేటలు వేశాయి. చెందిన ఇలా చెప్పుకుంటే పోతే మారేడుగొండ చెరువు, రామప్ప చెరువు కింద రైతులు వేలాది ఎకరాల పంటపొలాలు తీవ్రస్థాయిలో నష్టపోయారు. రైతులకు ప్రభత్వం తరపున సర్వే చేయించి ఆర్థికంగా చేయూతను ఇవ్వాలని లక్ష్మీదేవిపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేష్, డైరెక్టర్లు చంద్రగిరి రాజయ్య, అంతటి పెద్ద మొగిలి, ముష్కమల్ల శ్రీనివాస్, ఎంబటి సదయ్యలు ప్రభుత్వాన్ని కోరారు.

# ఆర్టీసీ ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించుకుందాం

నర్సంపేట, జూలై 29, ప్రభాతవార్త

ఎంతో మందికి సేవలందించే ఆర్టీసి ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించుకుందామని ఏఐటియుసి నాయకులు కందిక చెన్నకేశవులు అన్నారు. శనివారం పట్టణంలో సిపిఐ, ఏఐటియూసీ ఆధ్వర్యంలో సవ్ ఆర్టీసీ అనే అంశంపై ఏఐటియుసి నాయకులు గుంపెల్లి మునీశ్వర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఆర్టీసి కార్మికులు నాటి వంటా వార్పు, రహదారుల దిగ్బంధం, సకల జనుల సమ్మెతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉద్యమకారులు ఇచ్చినటువంటి ప్రతి పిలుపులో వారు పాలుపంచుకుంటూ తెలంగాణ సాధనలో కీలక భాగస్వామ్యం వహించారు. అలాంటి ఆర్టీసి కార్మికులు ఈ రోజు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తీవ్ర అలసత్వానికి శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. తెలంగాణలో ఆర్టీసి ఆస్తులను అమ్మకానికి పెడుతూ ఆర్టీసి కార్మికులు రావలసిన బకాయిలను ఇవ్వకపోగా ఆర్టీసి కార్మిక కుటుంబాలకు సంస్థపరంగా చెందవలసిన కనీస సౌకర్యాలు కూడా ఎత్తివేయడం అత్యంత బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెలపల్లి సూర్యప్రకాష్‌రావు, గోవర్ధన్, మియాపురం మైదానం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




# రేపటి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జూలై 29, ప్రభాతవార్త

ఈ నెల 31న జరుపతలపెట్టిన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బుదాసి అశోక్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న కార్మికులంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమ్మె శాంతియుతంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికే 17 డిమాండ్లను ప్రభుత్వం నుండి ఉంచామన్నారు. డిమాండ్లను నెరవేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ ముట్టడికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంచె దూడయ్య, ఉపాధ్యక్షులు పుటికల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి గర్నెపెల్లి రాజు, కోశాధికారి కుందూరు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ సురేష్, సహాయ కార్యదర్శి ఎండి.పాషా, బాబు, రాజేందర్, యాకయ్య, శ్రీను, వాగ్య, రమేష్, రాజు, రవి, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అమీనాబాద్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

చెన్నారావుపేట, జూలై 29, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శనివారం వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, జడ్పిటిసి పత్తినాయక్‌లు ప్రారంభించారు. బాలవికాస కేంద్రం వారి ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా వారిద్దరు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ప్లాంటు ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. తక్కువ ధరలకే ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటి జలాలు అందుతాయన్నారు. అలాంటి నీటిని వృదా చేయకుండా ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, ఎస్ఐ తోట మహేందర్, సంస్థ సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప్‌రెడ్డి, కోఆర్డినేటర్ ఆలకుంట సంపత్, ఉపసర్పంచ్ లింగస్వామి, మాజీ సర్పంచ్‌లు మల్లేషం, బాలరాజు, ఉపసర్పంచ్ లింగస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, లింగమూర్తి, వంశీకృష్ణ, దామోదర్, అశోక్, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట, జూలై 29, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు నర్సయ్య, జక్క సాయిలు, బొమ్మెర దూడాలుతో పాటు మరికొంత మంది గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకుల కనకమల్లు చిప్ప ఈశ్వర్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముగింపు పలకాలన్నారు. వివిధ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఎల్లప్పుడు ఉంటారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమర్థవంతంగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, బాషబోయిన రమేష్, హంస భద్రయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో వైద్యశిబిరం

మోత్కూరు ప్రభాతవార్త:



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా రామన్నపేటకు చెందిన మెడికల్ బృందం సందర్శించి 148 బాలికలకు శనివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన బాలికలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె డాక్టర్ అరవింద్, ఏఎన్ఎంలు లలిత, ఎండి.జహెదా, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, పాఠశాల ఎస్ఓ సిహెచ్.యాదమ్మ, ఉపాధ్యాయులు సిహెచ్.రేఖ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరి కోసం వినతి

రాజాపేట ప్రభాతవార్త:

ఆలేరు క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని శనివారం రాజాపేట మండలం మల్ల గూడెం సర్పంచ్ గోదుగు రాజు కలిసి మల్ల గూడెం గ్రామానికి నూతన రేషన్ షాప్ మంజూరు కొరకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మల్లగూడెం గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కొరకై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డబోయిన రాజు, జన్నపెల్లి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిలుచుని నిరసన

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో శనివారం 24వ రోజులు కొనసాగుతున్న సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వేముల హేమలత, కొమ్ము రేణుక, మాచర్ల రాజయ్య, దేవి నర్సింలు, రాంగళ్ళ మల్లేశం, గందమ్మల ప్రభాకర్, కటకుంట్ల శ్రీను, బొల్లా ప్రభాకర్‌రెడ్డి, జూపల్లి స్వప్న, మద్దుగాళ్ల బాలమ్మ, ఎర్రవల్లి మనెమ్మ, భూపతి, మినమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## రఘునాథపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో మర్కుక శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో అదరాను శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో అధిక శ్రావణమాసం శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయలం నుండి రఘునాథపురం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు, శివాలయం నుండి రామాలయం ప్రధాన వీదుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ నగర సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో కలిసి అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొడ్డుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చేన్న బాలసిద్దులు, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్టుపల్లి శ్రీధర్, దుడుక బాలాజీ, రేగొండ వెంకటేశం, కటకం శ్రీనివాస్, భోగ ధనంజయ, ఆడపు శివ, బెజగం బాలాజీ, రేగొండ వెంకటేశం, కటకం శ్రీనివాస్, భోగ ధనంజయ, ఆడపు శివ, బెజగం ఆత్మలింగం, భీమనపల్లి రమేష్, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, చెదుదూపు లక్ష్మణ్, ఆడెపు శివ, భోగ గిరి, బల్ల గణేష్, చేన్న నరసింహులు, లోక వెంకటేష్, సామల రమేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ కృష్ణ సాయి మందిరంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తనలో పాల్గొన్న విద్యార్థులకు శనివారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నోటు పుస్తకాలను అందజేశారు. మొదటగా ఆలయంలో ప్రతిష్ఠమూర్తుల వద్ద నోటు పుస్తకాలకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, సోమసాని రాజమల్లయ్య, బిరు శ్రీనివాసులు, ఎక్కల దేవి సోమరాజు దంపతులు, పెంట వెంకటేశం, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, పెద్ది సంతోష్‌కుమార్, నాల్ల శేఖర్, శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పొన్న సంతోష్, బెజగం శ్రీనివాసులు, ఉప్పల మనీష్, కుమావత్ నిహారిక, హర్షిత, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు.

# కాటారం వార్త

## మానేరు నదిలో గుర్తు తెలియని కొట్టుకు వచ్చినట్లయితే సమాచారం అందించండి

**-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్**

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



గత కొన్ని రోజుల నుండి విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మానేరు నది ఉప్పొంగి ప్రవహిస్తుందని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ తెలిపారు. కాటారం మండల పరిధిలో గల గంగారం, విలాసాగర్, దామరకుంట, గుంద్రాత్‌పల్లి గ్రామాల పరిధిలోని ప్రజలు సమీపంలో ఏవైనా గుర్తు తెలియని శవాలు కొట్టుకు వచ్చినట్లయితే వెంటనే స్థానిక ఎస్ఐ కాటారం సెల్ : 8712658117, పోలీస్ స్టేషన్ కాటారం సెల్ : 8712658139నంబర్‌లకు సమాచారం అందించాలని తెలిపారు.

## పచ్చిగడ్డి తిని పంచాయతీ కార్మికుల నిరసన

**-24వ రోజుకు చేరుకున్న జీపి కార్మికుల సమ్మె**

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారంతో 24వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా పంచాయతీ కార్మికులు పచ్చిగడ్డి తిని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, చిట్యాల శశికుమార్‌తో పాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కిరాణ వర్తక సంఘం నాయకులు

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



కాటారం పోలీస్‌స్టేషన్‌కి నూతనంగా వచ్చిన ఎస్ఐ ఎం.అభినవ్‌ని శనివారం కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐని శాలువాతో సన్మానించి, చిరు సత్కారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ఉప్పల గోవర్ధన్, దుర్గం రమేష్, కట్ల రాజయ్య, కొండగోర్ల బానయ్య, అయిత రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో మృతదేహాల సెర్చ్

**-తాడిచర్ల నుండి వల్లెంకుంట వరకు తిరుగుతున్న డ్రోన్**

**-కొయ్యూర్ పోలీసుల ముమ్మర గాలింపు**

మల్హర్‌రావు, జూలై 29, ప్రభాతవార్త



గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. మోరంచలో గల్లంతైన వారికోసం కొయ్యూరు పోలీసులు, టెక్నీషియన్స్‌తో కలిసి డ్రోన్ కెమెరాలతో మానేరుపై సెర్చ్ చేస్తున్నారు. శనివారం తాడిచర్లలో జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో మానేరు పరివాహక ప్రాంతాలను జల్లెడపట్టారు. తాడిచర్ల నుండి మల్లారం, పీవీ నగర్, వల్లెంకుంట వరకు మానేరుపై మృతదేహాలను గుర్తించేందుకు డ్రోన్‌లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా కొయ్యూర్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ..మోరంచవాగులో గల్లంతయిన వారిని గుర్తించడం కోసం డ్రోన్ కెమెరాల సాయంతో మానేరు పరిసరాలను సెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు. మానేరు శివారు ప్రాంతాల్లో గుర్తు తెలియని మృతదేహాలను ఎవరైనా చూస్తే వెంటనే కొయ్యూరు పోలీసుకలు సమాచారం అందించాలన్నారు.

## పారిశుధ్య పనులను అడ్డుకున్న జీపి జేఏసీ నాయకులు

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె 24వ రోజుకు చేరుకుంది. కాగా మండలంలోని చిదినేపల్లి, గుమ్మళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రయివేటు కార్మికులతో పారిశుద్ధ్య పనులను చేపడుతున్నారనే సమాచారంతో పంచాయతీ కార్మికుల జిల్లా జేఏసీ నాయకులు చేరుకొని పనులను అడ్డుకున్నారు. ఓవైపు తాము నిరవధిక సమ్మె చేపడుతుంటే ప్రభుత్వం మావల్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ ప్రయివేటు కార్మికులతో పనులు చేపడుతూ తమ సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణిని వీడనాడి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి పంచాయతీ కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా జేఏసీ నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్య, చిట్యాల శశికుమార్‌తో పాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్డీఓగా ఎల్.జీవాకర్ రెడ్డి పదోన్నతి

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



కాటారం తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎల్.జీవాకర్ రెడ్డి ఆర్డీఓగా పదోన్నతి పొందారు. ఈమేరకు శుక్రవారం ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఆర్డీఓగా జీవాకర్ రెడ్డి నియమితులయ్యారు. కాగా భూపాలపల్లి తాసీల్దార్ ఇక్బాల్, మహదేవపూర్ తాసీల్దార్ మాధవిలు కాటారం తాసీల్దార్‌గా రావడానికి సుముఖంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా ఇది వరకు కాటారం తాసీల్దార్‌గా మాధవి పని చేయడం గమనార్హం.

## పంచాయతీ కార్మికుల బిఎస్‌పి మద్దతు

కాటారం, జూలై 29, ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లిలో వరద బాధితులకోసం వెళ్తుండగా మార్గమధ్యలో కాటారం మండలకేంద్రంలో చేపడుతున్న నిరవధిక సమ్మెలో పంచాయతీ కార్మికులకు బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్ ఆధ్వర్యంలో కార్మికులకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గత 20రోజుల పైబడి కార్మికులు చేపడుతున్న కానీ ప్రభుత్వం తీరులో ఫలంం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా పంచాతీ కార్మికుల విషయంలో మొద్దునిద్ర వీడి జీపి కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి వారిని ఆదుకోవాలని బిఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎడి ఆమోస్, జిల్లా కార్యదర్శి బొడ్డు రాజ్‌కుమార్, కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, ఎండి అహ్మద్, రామగిరి రాజు, గుగ్గిళ్ల రాజ్‌కుమార్, కాటారం, దామెరకుంట సెక్టార్ అధ్యక్షులు బీరెల్లి మహేష్, కొడిపెల్లి సమ్‌దాన్, బిఎస్‌పి నాయకులు వాసంపల్లి వేణు, నక్క మహేష్, భిక్షపతి, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష లేకుండా ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**-ఏండ్ల తరబడి చేసిన సీనియారిటీని ప్రభుత్వం గుర్తించాలి**

**-కరోనా కష్టకాలంలో చేసిన తమ సేవలను గుర్తించాలి**

**-కాటారం ప్రభుత్వ దవఖాన ముందు నినాదించిన ఏఎన్ఎంలు**

కాటారం, జూలై 29, ప్రభాతవార్త

తెలంగాణలో 2దశాబ్దాలుగా ఎన్‌హెచ్ఎంలో సేవలందిస్తు, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించినప్పటికీ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించలేకపోయిందని 2వ ఏఎన్ఎంలు శనివారం నినాదించారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వారు తమ నిరసనను వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఏఎన్ఎం జాబ్స్ నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, అందులో తమకు వెయిటేజ్‌తో పాటు పరీక్ష రాయాలని నిబంధన ఉందన్నారు. కానీ తమకు పరీక్ష రాసే వయస్సు కాదని, ఇన్ని ఏండ్లుగా పని చేసి పరీక్ష రాయాలంటే మాతో అయ్యే పని కాదని తేల్చి చెప్పారు. కావున ఎలాంటి పరీక్షలు లేకుండా మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కావున అందరూ ఎవరి కోసమో కావు మనకోసం అనుకొని నేడు ఉదయం 6గంటల30నిమిషాలకు హైదరాబాద్‌లోని కోకాపేటలో ఉన్న మంత్రి ఇంటి వద్దకు వెళ్లి మంత్రికి వినతిని ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కావున ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఎన్‌హెచ్ఎంలో ఉన్న ఎంప్లాయిస్ అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాని కోరారు. ఈకార్యక్రమంలో 2వ ఏఎన్ఎంలు కె.శ్యామల, జే.సునీత, పాల్గొన్నారు.

### యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు

# అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులరైజేషన్ చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :** కేయూలోని కాంట్రాక్టు మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో తమ కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు రెండవరోజు కొనసాగాయి. ఈ దీక్షల ప్రారంభానికి కేయూ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ యం.రాంబాబు ప్రారంభించగా పార్ట్‌టైం లెక్చరర్ డా.బి.వీరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెర్లను రెగ్యులరైజేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు డాక్టర్ భిక్షపతి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తూ యూనివర్శిటీకి ఎంతోసేవలందిస్తు న్యాక్ ఎ+ రావడానికి తమ వంతుగా ఎంతో కృషి చేశారు. సీఎం రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగులను అందరిని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం మాట ఇస్తే తప్పరు కాబట్టి మీ ఉద్యోగాలను తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. అనంతరం రాఊష జాక్ కన్వీర్ డా.చిర్ర రాజు మాట్లాడుతూ ఇటీవల కాంట్రాక్టు అధ్యాపకులను కూడా జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లెక్చరర్‌లను పాలిటెక్నిక్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని సవినయంగా కోరుతున్నామని తెలిపారు. మూడవరోజు దీక్షలో కూర్చున్న వారిలో డా.టి.రాధిక, ఈ.రాజేశ్వరి, డా.వి.ప్రణీత, భాగ్యలక్ష్మి, డా.బొడిగ సతీష్, సోల్తికిరణ్‌గౌడ్, ఎడ్ల ప్రభాకర్, డా.నిరంజన్ శ్రీనివాస్, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.శ్రీలత, డా.రాధిక, డా.రాజేశ్వరి, డా.లక్ష్మి, డా.మంజుల, డా.సునీత, డా.రమాదేవి, డా.సత్యజుల, డా.రవీందర్, డా.సదాశివ్, డా.నాగేశ్వర్‌రావు, డా.డి.శ్రీనివాస్, డా.సూర్యనారాయణ, డా.మల్లేశ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులకు ఉన్నత పదవులు ఇచ్చిన వైస్‌ఛాన్సలర్‌కు కృతజ్ఞతలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :** కేయూలో గత 23సంవత్సరాల నుంచి కూడా కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్న కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ వైస్‌ఛాన్సరల్ గుర్తించని మా శ్రమను ఈ వైస్ ఛాన్సలర్ టి.రమేష్ సార్ గుర్తించి కాంట్రాక్టు అధ్యాపకులకు పదవులు ఇవ్వడాన్ని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘంగా వీసీకి కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాం అని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డా.శ్రీధర్‌కుమార్ లోధ్ తెలిపారు. అదేవిధంగా యూనివర్శిటీలో ఉన్న రెగ్యులర్ అధ్యాపకుల సంఘం వాళ్లు చౌకబారు ప్రచారం ఇకనైనా మానాలని, కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘంగా విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మహనీయుడు సినారే

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను**

**పరకాల, జూలై 29, ప్రభాతవార్త**

కవిగా, రచయితగా కొనసాగిన డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన మహనీయుడు అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. శనివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరధామంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహిత డా.సి.నారాయణరెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ తెలుగు సాహిత్య ప్రపంచానికి చెరగని చిరునామా, విశ్వంభర కావ్యం, విశ్వంభర కావ్యంతో తెలంగాణ సాహిత్యం విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సినారే అని కొనియాడారు. తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఘనత సినారేదని, నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి అన్నారు. సినీగేయ రచయితతో పటు కవిగా అన్ని రంగాల్లో ప్రతిభ కల్గిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అడుప రాము, శనిగరపు రజిని, నవీన్, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, బొచ్చు శ్రీను, భాస్కర్, బొచ్చు జెమిని పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో సినారే జయంతి వేడుక

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 29 ప్రభాతవార్త :**



జ్ఞానపీఠ అవార్డు గ్రహీత కవి, విమర్శకుడు ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి వేడుక శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధక్షతన వేడుకను నిర్వహించారు. ముందుగా సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ యాస భాష ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి నారాయణరెడ్డి అని అన్నారు. నారాయణరెడ్డి కవి విమర్శకుడే కాకుండా మంచి పరిపాలన దక్షత గల వ్యక్తి అని, తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పనిచేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సదాశివ్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షర్బత్ పంపిణి

**పరకాల, జూలై 29, ప్రభాతవార్త**



త్యాగానికి ప్రతీకగా నిలిచిన పండుగ మొహరం శనివారం షహదల్ (10వ రోజు)ను పురస్కరించు కొని స్థానిక ముస్లింలు ఈద్గా మసీదు వద్ద పాలతో చేసిన షర్బత్‌ను పలువురికి పంపిణి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజరికాన్ని వ్యతిరేకిస్తూ నాడు జరిగిన కర్బలా యుద్ధంలో నమాజు చేస్తుండగా శత్రు సేనలు హజ్రత్ హుస్సేన్‌ను హతమార్చారు. తన ప్రాణాలను అర్పించిన త్యాగదనులు హుస్సేన్ అని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా, బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బియాబానీ, అధికార ప్రతినిధి యండి మాక్స్‌దేఅలీ, ఇమామ్ అజీజుద్దీన్, ఖాద్రీ మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, మార్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, గొర్రె స్రవంతి రాజు, పట్టణ ముస్లింలు రబ్బాని, చందు సలీం, అబ్రార్, జియా, గౌస్ నాయకులు, పసల శ్రీనివాస్, దామ అనిల్, చెరుకు సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

**రాయపర్తి, జూలై 29, ప్రభాతవార్త**



ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను పరిశీలించి దరఖాస్తు చేసుకోవడానికి చివరి రెండు రోజులు మిగిలి ఉన్నందున యువత అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, నియోజకవర్గ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కార్దూరి రత్నాకర్‌రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జిలు అశ్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**రాయపర్తి, జూలై 29, ప్రభాతవార్త**



మండలంలోని కిష్టాపురం ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వాంకుడోత్ ధన్‌సింగ్ కుమారుడు వాంకుడోతు రాములు అనారోగ్యంతో మరణించగా శనివారం ఆయన ప్రార్థీవ దేహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మున్సిపాలిటీ నిర్లక్ష్యం... లక్షలాది నష్టం!

**-బాధితుడి ఆక్రందన**

**పరకాల, జూలై 29, ప్రభాతవార్త**

పరకాల, పురపాలక సంఘం పరిధిలోని హన్మకొండ రహదారిలోని ప్రాంతాలు వరద దాటికి గురయ్యాయి. ఆంధ్ర బ్యాంక్ సమీపంలోని ప్రాంతాలలో నీరు చేరింది. ఈ క్రమంలో శుక్రవారం షాపు తెరిచిన ఎరువుల షాపు యజమాని గందె వెంకటేశ్వర్లు వర్షపు నీటిలో మునిగిపోయిన ఎరువుల బస్తాలను చూసి విలపించాడు. ఈ దుర్ఘటనలో రూ.5లక్షల విలువ గల ఎరువుల బస్తాలు నీట మునిగి నష్టాన్ని కలిగించాయని తెలిపారు. తమ ప్రాంతంలో డ్రైనేజీలు సక్రమంగా లేవని మరమ్మత్తు చేయాలని మున్సిపాలిటీ వారికి సమాచారం అందించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే తాను నష్టానికి గురైనట్లు ఆక్రోశించాడు.



# నర్సంపేట వార్త

## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నెక్కొండ, జూలై 29, ప్రభాతవార్త



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న నెక్కొండ –నర్సంపేట రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం పరిశీలించారు.మొన్నటి రోజున విపరీతంగా కురిసిన జోరు వానలో ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు.నెక్కొండ పట్టణ సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద వరద తీవ్రతకు పూర్తిస్థాయిలో కోతకు గురై రాకపోకలకు ఆటంకం కలగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని స్వయంగా గమనించి,యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కాగా శనివారం జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించి వర్షాకాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని,అదేవిధంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,నెక్కొండ–నర్సంపేట వరకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వర్షానికి దెబ్బతిన్న ప్రతిచోట ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆర్ అండ్ బి మరియు ఏఈలు, నెక్కొండ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ లబ్ధిదారులకు రూ.33లక్షల చెక్కుల పంపిణి

నర్సంపేట, జూలై 29, ప్రభాతవార్త

నియోజకవర్గంలో 23 మంది ముస్లిం మైనారిటీ లబ్ధిదారులకు రూ. 33 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 120 మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లు అర్హత కలిగిన వారు ఆగస్టు 15 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని మైనార్టీ అధికారులకు సూచనలు చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎంకి, ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్, ఎంపిపిలు, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, పట్టణ మైనార్టీ కమిటీ అధ్యక్షులు సభ్యులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

చెన్నారావుపేట, జూలై 29, ప్రభాతవార్త

ముస్లింలు మొహరం వేడుకలను భక్తి శ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. మొహరం వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో పీరీల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య మాట్లాడుతూ మొహరం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాగే మత సామరస్యాన్ని పెంచుకోవాలన్నారు. మహ్మద్ ప్రవక్త మనువడు అయిన హుస్సేన్ ఇబ్న్ అలీ కర్బల యుద్ధంలో దారుణ హత్యకు గురైన హిమామ్ ముస్సేన్‌లను స్మరించుకుంటూ మొహరం వేడుకలు జరుగుతాయన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకొని గ్రామాల్లో మొహరంను జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు ఎండి.అయూం, జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, పాషా టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, సొసైటి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, కంది కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.లింగాపురంలో... మండలంలోని లింగాపురం గ్రామంలో వేడుకలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి పీరీల ఊరేగింపు వేడుకలో పాల్గొని చివరి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాటి వీరుల ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం ప్రకటించారు. , జిత్, రిజ్వాన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఆల్రెడీ డిక్లేర్ అయింది సాధించాల్సిన మెజారిటీ మన టార్గెట్

### -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నెక్కొండ, జూలై 29, ప్రభాతవార్త



గెలుపు ఆలెడీ డిక్లేర్ అయింది సాధించాల్సిన మెజారిటీ మన టార్గెట్ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం రానున్న ఎన్నికల దృష్ట్యా ఈ 90 రోజులు అత్యంత కీలకంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ పార్టీ మనది ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నారు.ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకు అద్భుతంగా కృషి చేస్తున్న ప్రభుత్వ పని తీరును గ్రౌండ్‌లోకి తీసుకెళ్లండి.పెన్షన్ డబ్బుల పెంపు, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ లాంటి బృహత్తర పథకాల ద్వారా నిరుపేదలకు ఆర్థిక చేయూతనిచ్చి ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేసిన ప్రభుత్వం మనదని అన్నారు.గతంతో ప్రతి పోల్చితే గ్రామంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. ఒకప్పుడు అసలు పట్టింపేలేని పల్లెలు నేడు కేసీఆర్ పాలనలో పచ్చదనం పారిశుద్ధ్యంతో కళకళలాడుతున్నాయి.ఈ ప్రాంత ప్రజల అశీస్సులు మరియు మీ అందరి ఐక్యత సహాయ సహకారాలతోనే అనేక ప్రాజెక్టులకు కేంద్ర బిందువుగా ఈ స్థాయిలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పీటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, గంట దామోదర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబి, ఆవుల చంద్రయ్య, సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, తాటిపల్లి శివకుమార్, గాదె భద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

నల్లబెల్లి, జూలై 29, ప్రభాతవార్త



వరద బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన అతి భారీ వర్షాల వల్ల పెద్ద ఎత్తున పంట నష్టం జరిగి ఇండ్లు కూలిపోయి ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. చెరువులు గండిపడి రోడ్లు దెబ్బతిని రవాణా వ్యవస్థ చిన్నాభిన్నమై ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారన్నారు. వరద ప్రవాహంలో మృతిచెందిన వారి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే అధికారులతో రైతులకు జరిగిన పంట నష్టంపై ఇండ్లు కూలిన వాటిపై సర్వే చేసి తక్షణమే నష్టపరిహారం చెల్లించి ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాసింగ్ మండల అధ్యక్షుడు కుసుంబ రగుపతి, క్లస్టర్ ఇంచార్జి జెట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మృత్యుకారుని గోస

నల్లబెల్లి, జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన గోనెలా సాంబయ్య అనే వ్యక్తి గ్రామానికి చెందిన మామిండ్ల చెరువును సంవత్సరానికి 1 లక్ష 50 వేల చొప్పున రెండు సంవత్సరాలు వేలం పాట పాడినారు.రెండు సంవత్సరాల రూపాయలు 3 లక్షలు ఒకేసారి కట్టినాడు.ఈ మామిండ్ల చెరువుకు రెండు మత్తడిలు ఉంటాయి.ఇటీవల కురిసిన వర్షానికి చాపలు బయటకు పోకుండా చెరువుకు రెండు వైపులా రెండు వలలు కట్టినారు.రెండు మత్తడిల దగ్గర వలలు తెగిపోవడంతో చెరువులో ఉన్న చాపలన్నీ వాగులో పడిపోయాయి.పడిపోవడంతో దాదాపుగా 5 లక్షల నష్టం వాటిల్లడంతో బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు.వీరిది బీద కుటుంబం కావున ప్రభుత్వం స్పందించి తనని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలి

నెక్కొండ, జూలై 29, ప్రభాతవార్త



ఈ నెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను కార్మిక వర్గమంతా విజయవంతం చేయాలని మన సమస్యల కోసం సన్నద్ధం కావాలని రాష్ట్ర జెఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య కోరారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొని మాకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 17 డిమాండ్లతో సమ్మె చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించకపోగా అధికారులతో తీవ్ర ఒత్తిడి చేస్తూ నిర్బంధాన్ని ప్రదర్శిస్తూ సమ్మెను విరమించండి అని క్రింది స్థాయిలో ఐటి కార్మికులకు పెడుతూ ఇబ్బంది పెడుతున్నది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్సీ ప్రకారం పంతొమ్మిది గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్సీ ప్రకారం పంతొమ్మిది వేల వేతనాలు చెల్లించాలని ఆలోపు మున్సిపల్ కార్మికుల వల్లె 15600 స్వీపర్లకు, కారోబార్లకు 19500 అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని 51 జీవోను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్య నరేష్, ఉపాధ్యక్షులు సాయిలు, ఉన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

దుగ్గొండి, జూలై 29, ప్రభాతవార్త



పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుంది అనుకుంటే ఒక్కరికి కూడా ఉద్యోగం రాలేదన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు గిన్నె నర్సింహస్వామి, నాయకులు యాగయ్య, పెండ్యాల సాంబయ్య, సొదారపు బాలయ్య, ఒలిగె నర్సింగరావు, రొట్టె రమేష్, కొలిపాక భాస్కర్, కొలిపాక వెంకటేశ్వర్లు, గన్నారపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రామన్నగూడెం పుష్కర ఘాట్‌ను సందర్శించి మాట్లాడుతూ.. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా వాగులు, వంకలు పొంగి గోదావరి ఉగ్రరూపం దాల్చింది. అధిక వర్షం వల్ల గుండ్లవాగు, జంపన్న వాగు భారీగా ప్రవహించాయి. అధికారులు అప్రమత్తమైనప్పటికీ దాటించే క్రమంలో కొండాయి గ్రామస్థులు కొంతమంది కొట్టుకొని పోవడం జరిగింది. అధికార యంత్రాంగం ఎంత ప్రయత్నించినప్పటటికీ కాపాడలేకపోయారు. కొంతమంది చనిపోవడం జరిగింది. వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుంది. గోదావరిలో ఇప్పుడు 14 లక్షల 80 వేల క్యూసెక్కుల వాటర్ ప్రవహిస్తుందని, రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అయినప్పటికీ ఎస్పీ గౌష్ ఆలం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ శాఖ చైర్మన్ గోవింద్ నాయక్, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ, అందుబాటులో ఉంటారు. అలాగే మన వరంగల్



ఉమ్మడి జిల్లాకు రెండు బోట్లను ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ ప్రమాదమైన ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, అలాగే తెగిపోయిన రోడ్లను కూడా మరమ్మత్తులు చేయించడానికి అంచనాలు చేస్తున్నామని, బోరు నీళ్ళ పైపులు చెడిపోయినప్పటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తున్నామని, భూపాలపల్లి జిల్లాలో మోరంచేపల్లి రగామంలో 600 మందిని ఏటూరు నాగారం మండలంలోని కొండాయి, మల్లెల గ్రామాలకు చెందిన 55 మందిని కాపాడడం జరిగింది. అయినప్పటికీ కొంత నష్టం కలిగింది. అలాగే కరెంటు లేని గ్రామాలకు కరెంటు కూడా త్వరగా అందించటానికి అధి.కారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్, పీఏసీఎస్ చైర్మనన కునూరు అశోక్, ఎంపీపీ అంతటి విజయ, రామన్నగూడెఎం సర్పం చ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎగ్గడి కోటయ్య, పల్లా రఘు తదితరులు పాల్గొన్నారు.




## కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

ములుగు, జూలై 29, ప్రభాతవార్త :

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, ప్రధానకార్యదర్శి శిరుప సతీష్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివిల్లో పనిచేసే ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయునీలు మరియు బోధనేతర సిబ్బంది, మంచి ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నారని వారు తెలిపారు. గతంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహిళా ఉద్యోగుల మాదిరిగా వారికి వర్తించే అన్ని సెలవులను మంజూరు చేయాలని, ఆరోగ్య భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు.

## టిఎస్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్

ములుగు, జూలై 29, ప్రభాతవార్త :

తెలంగాణ రజక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా గుమ్మడవెల్లి లక్ష్మణ్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డెపల్లి సారంగపాణి శనివారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వ తేదీన మంత్రివర్గ సమావేశంలో చాకలి కులుస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశం పరిశీలించాలని కోరారు. దీనిపై కేబినేట్ ఒక తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపించాలని ఆయన తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రజక బంధు ప్రకటించాలని, హెల్త్ కార్డులు ఇవా ్వలని ప్రభుత ్వం కుల వృత్తులకు ఇస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా అందించాలని కోరారు. వెట్టిచాకిరి కింద ఇచ్చినటువంటి ఇనాం భూములకు వెంటనే పట్టాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పోస్టులను వెంటనే రజకుల ద్వారా భర్తీ చేయాలని తెలిపారు. రజకుల దామాషా ప్రకారం ఐదు అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదురుపాక పోశం, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల సదానందం, రాష్ట్ర అధికార ప్రతినిధి బిక్షపతి, హనుమంతు, మహిళా జిల్లా నాయకులు శోభ, పోషక్క, జిల్లా, మండల గ్రామ మహిళా నాయకులు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## బూర్గుపేటలో సేవాభారతి సరుకుల పంపిణీ

వెంకటాపూర్, జూలై 29, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలో వరద బాధితులకు ములుగు సేవా భారతి ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామంలోని సుమారు 45 కుటుంబా లకు బియ్యం మరియు ఇతర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా భారతి బాధ్యులు చల్లగురుగుల మల్లయ్య, బాణాల సుధాకర్, ముక్కు సుబ్బారెడ్డి, కొత్తపల్లి పోషన్న, శిరుప సతీష్ కుమార్, రామగిరి శ్రీనివాస్, కొండ్ల శ్రీనివాస్, వీరగాని శివతేజ, బెల్లంకొండ వినోద్, నాగరాజు, సాయి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఔదార్యం

### బూర్గుపేటలో దుప్పట్లు, బియ్యం పంపిణీ

### ప్రభుత్వం రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణవేణి నాయక్

ములుగు, జూలై 29, ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలకు బూర్గుపేట చెరువు తెగిపోయి ముగ్గురు గల్లంతైన విషయం తెలుసుకొని బిజెపి నాయకులు తమవంతుగా శనివారం సహాయసహకారాలు అందించారు. గ్రామంలో 45 ఇళ్లు కూలిపోగా వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్ క్వింటాలు బియ్యం 55 దుప్పట్లు గ్రామస్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, నాయకులు వైదుగుల తిరుపతి రెడ్డి, గంగుల రాజ్ కుమార్, తక ళ్లపల్లి సుమన్ రావు, బెల్లంకొండ వినోద్, బూర్గుపేట బూత్ అధ్యక్షులు గంప సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల పండుగ

హాలియా, ప్రభాతవార్త. జూలై 29:

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో మొహారం సందర్భంగా పీర్ల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిప్పుల కొలిమి చుటూ కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లీం సోదరులు అలావ్ వేడుకలను పురస్కరించుకొని పూనకము వచ్చిన వారు సవారిలను ఎత్తుకొని నిప్పుల కొలిమి నుండి వెళ్లారు. కార్యక్రమంలో ముస్లీం మైనా ర్టీ జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, అన్వర్‌ఖాన్, యూసుఫ్‌ఖాన్, ఫెరోజ్ ఖాన్, లతీఫ్ఖగన్, అప్రోజ్‌ఖాన్, హిందూ సోదరులు జల్ల పుల్లయ్య, ఈగల కొండలు, పేరూరు గోవిందు, జాల సైదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో సనీ పక్కీలో భారీ చోరీ

చౌటుప్పల్, జూలై 29 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో సనీ పక్కీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని న్యూ విశ్వకర్మ కాలనీలో నివాసం ఉంటున్న పెరికేటి నగేష్ ఇంట్లోకి ఇంట్లో అందరు ఉన్న సమయంలోనే అర్ధరారతి గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 10 తులాల బంగారం, కొంత నగదును అపహరించుకెళ్లారు. అదే విధంగా అదే కాలనీలో నివాసం ఉన్న కట్టా సుబ్రమాన్యం ఇంట్లోకి చొరబడి సుమారు రూ.40 వేల విలువచేసే కొంత బంగారం, డబ్బును అపహరించుకెళ్లారు. ఈ మేరకు చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య, సిఐ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి అక్కడికి సందర్శించి వివరాలనే సేకరించారు. ఇందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాపుత జరుపుతున్నారు.

## రామప్పను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

ములుగు, జూలై 29, ప్రభాతవార్త :

రామప్ప దేవాలయాన్ని అడిషనల్ కలెక్టర్ డా. వేణుగోపాల్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప శిల్ప కళా సంపదను సందర్శించి సంభ్రమాశ ్చర్యాలు గురయ్యారు. ఆయన వెంట తహసీల్దార్ మంజుల, స్పెషలాఫీసర్ శ్రీపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్.ఐ తదితరులు ఉన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే

నార్క టప్పల్లి, జూలై 29 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి ఆరోగ్యాన్ని చేకూరుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిటి పెన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మొత్తం 11 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కులను ఆయన అందజేశారు. నార్కట్‌పల్లి మండలం యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎమ.బాలకృష్ణ కు రూ.2.5లక్షలు, మాధవ యడవెల్లి గ్రామానికి చెందిన జె.ఐలయ్యకు రూ.2.5 లక్షల తో పాటు కట్టంగూరు, చిట్యాల మండలాలకు చెందిన వారికి కూడా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మేడి శంకర్ పుష్పలత, నాయకులు శంకర్, సాయి, సతీష్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలు తీర్చేది కాంగ్రెస్ పార్టీ

### 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

### ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్భాంధవుడు

### మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్

**మహబూబాబాద్, జూలై 29, ప్రభాతవార్త**

పేద ప్రజల కష్టాలను తీర్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్యతో కలిసి పట్టణంలోని కాంగ్రెస్పార్టీ కాలనీకి చెందిన ప్రజలు అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని సుమారు 100కుటుంబాలకు బియ్యం, కురగాయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత వారం రోజుల నుండి భారీ వర్షాల వల్ల వచ్చిన వరధతో ప్రజలు కొట్టుమిట్టాడుతుంటే కనీసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపి, మంత్రిగాని పట్టించుకున్న పాపన పోలేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. వారికి కావాల్సింది పేదల కష్టసుఖాలు కాదు కేవలం వారి ఓట్లు మాత్రమే కావాలని విమర్శించారు. మరికొద్దిరోజుల్లో వచ్చి ఇవి చేస్తాం అది చేస్తాం మాకు ఓట్లేయండని పిట్టలదోరల్లా మాయమాటలు చెప్పడానికి తయారవుతున్నారని వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఇంతటి గడ్డు పరిస్థితిలో ఏ ఒక్క నాయకుడు కన్నెత్తికూడా చూడకపోవడం చాలా బాధకరం అన్నారు. రాష్ట్రం మొత్తం వర్షందాటికి విలవిలలాడుతుంటే సిఎం కేసీఆర్ మాత్రం పక్కరాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నారని ఇది సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజల మీద ఎలాంటి మమకారం సీఎంకు లేదని దుయ్యబట్టారు. మహబూబాబాద్ జిల్లాలో ఇండ్లు కూలిన వారికి కొత్త ఇండ్లునిర్మించి ఇవ్వాలని, ఆస్థినష్టం జరిగిన వారికి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరామత్తు చేయించాలన్నారు. మున్సిపాలిటిలో వరధకు కొన్నిచోట్ల పైపుల లీకేజి కావడంతో బురధనీరు అందులోకి చేరుతుందని వెంటనే మున్సిపల్ అధికారులు మరామత్తులు చేయాలన్నారు. అట్టినీటిని ప్రజలు త్రాగడం వలన నానారకాల జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మొద్దునిద్రలో ఉన్న ఈ ప్రాంత నాయకులు, అధికారులు కళ్లుతెరిచి జిల్లాలో పర్యటించి నష్ట నివారణ నివేధికను రూపొందించి తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రసాద్నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.హరుణ్, వెన్నమల్ల వెంకటస్వామి, రమేష్నాయక్, కత్తిస్వామి, శ్రీపాల్రెడ్డి, రియాజ్ అన్సారి, వంశీనాయక్, సత్య మనోరమ్మ, వీరేందర్, విష్ణు, శ్రీనివాస్, రాము, విజయ, అరుణ్నాయక్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నష్టంపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష




**ప్రభాతవార్త- హన్మకొండ:**
హనుమకొండ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్రావు గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపైన వరంగల్, మనుమకొండ జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లతో, వివిధ శాఖలకు చెందిన అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో చీఫ్విప్ ఎమ్మెల్యేలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాణాలని సైతం లెక్కచేయకుండా వరద బాధితులను కాపాడిన ఆర్ఎఫ్ టీం వారిని ప్రశంస పత్రం, షీల్డ్తో మంత్రి ఎంపి, మేయర్, సీపీ, చీఫ్విప్ ఎమ్మెల్యేలు అంచనవేశారు. అనంతరం మాట్లాడుతూ నీట మునిగిన కాలనీల ప్రజలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్, మున్సిపల్ ఇతర శాఖ అధికారులు పగలు రాత్రి అనే తేడా లేకుండా చాలా కష్టపడిన వారందరికి అభినందనలు తెలిపారు.

### వరద భాదితులను

# ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### చెక్డ్యాం నిర్మాణాలే ముంపుకు కారణం

### అనాలోచిత నిర్ణయాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

### మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్బాబు

**మల్హర్రావు, జూలై 29, ప్రభాతవార్త**

గత వారం రోజులుగా ఉరుస్తున్న వర్షాల వల్ల వరదల్లో నష్టపోయిన బాధితులను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్బాబు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన వరద బాధితులను రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. మండలకేంద్రమైన తాడిచర్లలో పర్యటించిన ఎమ్మెల్యే శనివారం మల్లారం, చిన్నతూండ్ల, దబ్బగట్టు గ్రామాల్లో పర్యటించారు. మానేరు ఉధృతికి పలువురు రైతుల పొలాల్లో వేసిన ఇసుక మేటలను, మానేరులో కొట్టుకు పోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, మోటార్లను, వరద ముంపునకు గురైన పలువురు ఇండ్లను పరిశీలించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికను పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం అనాలోచితమైన నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టులతో పాటు మానేరుపై చెక్ డ్యాంల నిర్మాణం వల్ల ముంపు ఎన్నడూ లేని విధంగా బ్యాక్ వాటర్తో వేలాది ఎకరాల్లో రైతుల భూములు మేటలు వేసి సాగుకు నోచుకోని దుస్థితి ఏర్పడిందని



అన్నారు. మానేరు, కాళేశ్వర బ్యాక్ వాటర్తో ముంపుకు ముందు చూపు అంచన వేయడంలో సంబంధిత అధికారులు, ప్రభుత్వం విఫలం అయ్యారని అన్నారు. మానేరు పరివాహక ప్రాంతాల్లో తాడిచర్ల నుంచి వల్లెంకుంట వరకు కరకట్ట నిర్మాణాలు చేసి రైతుల పొలాలు ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈప్రాంత రైతులకు ఉపయోగపడే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును విస్మరించి కేసీఆర్ మంథని ప్రాంత రైతులకు తీరని అన్యాయం చేశారని, ఇలాంటి ప్రభుత్వం ద్వంద్వనీతిని ప్రజలు గమనించి బుద్ధి చెప్పాలని కోరారు. వరదల్లో నష్టపోయిన బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపపి చింతలపల్లి మల్హర్రావు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు చెప్యాల మాధవరావు, ఎంపిటీసీ అవిర్నేనని ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐత రాజిరెడ్డి, కొయ్యూర్ ఉపసర్పంచ్ మమత, ఆగరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, రేవేళ్లి లింగయ్య, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలలో ప్రత్యేక వైద్యశిబిరాలు

### సందర్శించిన డిఎంహెచ్ఓ

**గూడూరు, జూలై 29, ప్రభాతవార్త**

భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని అయోధ్యాపురం పిహెచ్సి పరిధిలో ఉన్న గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో శనివారం వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో ప్రతే ్యక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయా విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్న



వసతిగృహాలను, వంట గదులను, డైనింగ్ హాల్ ్లను పరిశీలించి పాటించాల్సిన పరిశుభ్రత గురించి వివరించారు. విద్యార్థులకు వేడివేడిగా అప్పడే వండిన ఆహార పదార్థాలను వడ్డించాలని సూచించారు. ఆహారం కలుషితం కాకుండా సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సందర ్భంగా ఆయా ఆశ్రమపాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులం ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న సమయంలో జిల్లా వైద్యాధికారి హరీష్రాజ్ గురుకులాన్ని సందర్శించారు. సిబ్బంది, విద్యార్థినులతో మాట్లాడి ఆరోగ్య సూత్రాల పట్ల వారికి అవగాహన కలిగించారు. వర్షాకాలం సీజన్ కావడం వల్ల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ గురుకులానికి చెందిన ఇద్దరు బాలికలు శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికాగా తొలుత గూడూరు సిహెచ్సికి ఆ తర్వాత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విశయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ గురుకులాన్ని సందర్శించి పలు సూచనలు చేసారు. గురుకులంకు చెందిన 145 మంది బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఈ వైద్య శిబిరాల్లో హెచ్ఇఓ లోక్యానాయక్, పిహెచ్ఎన్ కోమల, అరుణమ్మ, సర్దార్బాబు, కరీంబీ, రజిత, ఆశ వర్కర్లు సునిత, పద్మ పాల్గొన్నారు.

### వరంగల్ తూర్పులో

# షాదీముబారక్ చెక్కుల పంపిణి

### 1,25,14500 రూపాయల విలువగల 125 చెక్కులు

### లబ్ధిదారులకు అందజేత... ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన షాదీముబాకర్ చెక్కుల పంపిణితో మైనార్టీ ఇండ్లలో కేసీఆర్ ప్రభుత్వం బాసటగా నిలిచారని మొహర్రం పర్వదిన షాధిముబారక్ వారి ఇండ్లలో మరింత వెలుగులు నింపాయని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 125 మందికి షాదీముబారక్ చెక్కులను ఓ సిటిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదింటి పెద్దన్న కేసీఆర్ అందిస్తున్న సాయం షాదీముబారక్ అని ఆడబిడ్డ పెళ్లిళ్ల పేదింట్ల భారం కావద్దని పెద్దమనసుతో కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అందిస్తున్నారని ప్రతి ఇంట్లో సంక్షేమ పథకం ప్రతి మోమున చిరునవ్వు నిలవడమే కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక పోస్టాఫీస్ మారదు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై29, ప్రభాతవార్త**



మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాకలో ఉన్న తపాలశాఖను ఎక్కడకు మార్చరని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. జిల్లాలోని కొత్త బజార్లో ఉన్న పత్తిపాక పోస్టాఫిస్ను జిల్లా కలెక్టరేట్లోకి మారుస్తూ తపాలశాక నిర్ణయం తీసుకుంది. దీంతో పత్తిపాకలో ఉన్న పెన్షన్దారులు, ప్రజలు తమకు తపాలశాఖ లేకపోతే చాలా ఇబ్బంది అవుతుందని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవితకు విన్నవించుకున్నారు. దీంతో శనివారం స్థానిక ప్రజల కోరిక మేరకు తపాలశాఖ జనరల్ ఏవిఎస్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి తపాలశాఖను ఇక్కడే కొనసాగించాలని ఒప్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పెన్షన్దారులు, ఖాతాదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ధ్వంసమైన రోడ్డును సరి చేసారు

**గూడూరు, జూలై 29, ప్రభాతవార్త**

భారీ వర్షాల నేపథ్యంలో మూడు రోజుల పాటు గూడూరు సమీపంలోని పాకాలవాగు వంతెనపై నుండి పొంగి ప్రవహించగా ఆ వరద ధాటికి వాగు సమీపంలోని బిటిరోడ్డు ధ్వంసమైన విశయం తెలిసిందే. ధ్వంసమైన రోడ్డు గురించి వార్త దినపత్రిక ప్రచురించింది. కాగా స్పందించిన స్థానిక అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేసే దిశగా శనివారం చర్యలు చేపట్టారు. ఆర్అండ్బి అధికారుల అభ్యర్థన మేరకు అయోధ్యాపురం సర్పంచ్ తులసీరాం ఆధ్వర ్యంలో తొలుత ధ్వంసమైన రోడ్డు ప్రాంతంలో డోజర్ సాయంతో చదును చేసారు. ఆ తర్వాత ఆర్అండ్బి అధికారులు తెప్పించిన మెటల్ మిక్సర్ను రోడ్డుపై పరచి చదును చేయించారు. రోడ్డు ధ్వంసమై పెద్దపెద్ద గోతులు పడడంతో శనివారం ఉదయం నుండి ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర ్పడింది. మరమ్మతుల అనంతరం ఆ ఇబ్బంది తొలిగిపోయింది.



## పోలీసులు ప్రజల సంరక్షకులా వీధిరౌడీలా

సహాయం చేయడానికి వచ్చినవారిపై పైసాచిక దాడులా

డ్యూటీలు బందుచేసి టిఆర్ఎస్ సభ్యత్వం తీసుకోవాలి

సభ్య సమాజం సిగ్గుపడేలా పోలీసులు వ్యవహరిస్తున్నారు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూలై29 ప్రభాతవార్త:

వరద సహాయక చర్యల్లో పాల్గొనడానికి వచ్చిన బిజెపి నాయకులపై వరంగల్ ఏసిపి పైసాచిక దాడులు చేయడం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం గతనాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రకాళి చెరువుకు గండిపడి కాలనీలు నీట మునగడంతో సహాయక చర్యలు అందించడానికి వచ్చినవారిపై దాడులు చేయడంతో గాయాలపాలైన వారిని వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సంఘటనా స్థలంతో పాటు ఎంజిఎంకు తరలించిన వారిని పరామర్శించి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడూ ప్రజలకు భరోసాతో పాటు సహాయక చర్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధంగా పోలీసులు భావిస్తున్నారా అని ప్రశ్నించారు. గత నాలుగు రోజులుగా పోలీసులు టిఆర్ఎస్ నాయకులు అందించిన సేవలు సహాయక చర్యలు ఏ మూలకు సరిపోలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు యువత సమిష్టి కృషితోనే వరదల్లో చిక్కుకున్న బాధితులకు కొంత మేరకు కాపాడ గలిగారని గుర్తించుకోవాలని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు తొత్తులుగా మారి బిజెపి నాయకులపై దాడులు చేయడం



హేయమైన చర్యఅని ఇతర పార్టీ నాయకులు వచ్చి సహాయం చేస్తే అధికార పార్టీ బాగోతం బయట పడుతుందనా లేక ప్రజల్లో పలచన అవుతారా అనే భయంతో పోలీసులతో దాడులు చేయడం సరైన పద్ధతి కాదని అంతగా ఇష్టం ఉంటే టిఆర్ఎస్ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. బిజెపి నాయకులపై కార్యకర్తలపై అక్రమంగా దాడులు కేసులు పెడితే చట్టం ముందు ప్రజాక్షేత్రంలో ధోషులుగా నిలబెడుతామని హెచ్చరించారు. బిజెపి బిజెవైఎం నాయకులపై దాడులకు వరంగల్ ఏసిపి బోనాల కిషన్ నైతిక భాధ్యత వహించాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భైరి మురళీకృష్ణ, బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, భైరీ శ్యాం సుందర్, ఆడెపు వెంకటేష్, అవురూప రజినీష్ నేత, మామిడాల సతీష్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను కలిసిన తిమ్మాపూర్ ఎస్సీకాలనీ వాసులు



మామునూర్ జూలై 29 ప్రభాతవార్త:

తిమ్మాపూర్ ఎస్సీ కాలనీ వాసులు తమ సమస్యలు పరిష్కరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు.

ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, ట్రీజర్ బాక్స్, రోడ్లు డ్రైనేజీలు స్మశానవాటిక కాంపౌండ్‌వాల్, స్నానపు గదులు ఇతర విషయాలపై విన్నవించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చూస్తానని హామీ ఇచ్చారని అన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రవి, యూత్ అధ్యక్షులు జన్ను భరత్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము సదానందం, జోగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింత అనిల్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇల్లందుల శ్రీకాంత్, చింత శివ, చింత శివ, చింత రవి, మిద్దెపాక నవీన్, జోగు వెంకటస్వామి, కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణకై పార్లమెంట్‌లో చట్టం తేవాలి



వరంగల్ జూలై29 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకై పార్లమెంట్‌లో చట్టం తేవాలని కంటెస్టెడ్ ఎంపి అభ్యర్థి చింత సాంబమూర్తి ఆధ్వర్యంలో తూర్పు బిజెపి నాయకులు సికింద్రాబాద్ క్లాసికల్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ఇంచార్జి పొలసాని మురళీధర్ రావు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వందమంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొంటే అందులో తొంభై ఎనిమిది మంది షెడ్యూల్ కులాల వర్గీకరణ విషయంలో ఎంతో కొంత అనుకూలంగా ఉండి ఒక్క అడుగు ముందుకు వేసింది బిజెపి మాత్రమేనని అన్నారు. నరేంద్ర మోడి ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందు చూపులో ఉన్నాడని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోలెపాక మార్టిన్ లూథర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోలెపాక జనార్ధన్, జిలకర వీరస్వామి 13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నగర మేయర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ఏడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం భద్రకాళి చెరువు గండి పడిందని, ఈ సందర్భంగా నగర ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, మున్సిపల్, రెవిన్యూ అధికారులతో పాటు ఇరు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, బల్దియా కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులు, ఉదయం నుండి గండి పడ్డ ప్రాంతంలోనే ఉండి విడుదలయ్యే నీరును నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మేయర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్‌తో పాటు నగర పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అధికారులు తదితరులు కలిసి భద్రకాళి చెరువును చుట్టు పక్క ప్రాంతాలను సందర్శించారు.



## డివిజన్ ప్రజలకు ఆదుకోవడం మా కర్తవ్యం

ఏడు రోజుల నిత్యం ప్రజలతో మమేకమైన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ నగరంలో గతవారం రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అతి భయంకరమైన పరిస్థితిలను ఎదుర్కొంటున్న 28వ డివిజన్ పరిధిలోని హంటర్ రోడ్డు ప్రాంతంలోని కాలనీలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలనీవాసులు కష్టాలను గ్రహించిన స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పగలు రాత్రి తేడా లేకుండా స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొనడం జరిగింది. సంబంధిత అధికారులు సహాయానికి స్పందించిన స్పందించకపోయిన ప్రభుత్వ సహకారంతో పాటు తన వ్యక్తిగతంగా నిరాశ్రయులైన వందల మంది బాధితులకు తన సొంత ఖర్చులతో భోజన సదుపాయం త్రాగునీరు వైద్య శిబిరాలు ఇలా అనేక మౌళిక సదుపాయలు పదు సంఖ్యలో పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయడంతో పాటు జలదిగ్బంధంలో చిక్కుకున్న సుమారు 800 నుండి 1000 మందికి పైగా బాధితులను ట్రాక్టర్లు జెసిబిలతో డివిజన్ ప్రజలను రక్షించి పునరావాస కేంద్రాలను తరలించడంతో పాటు స్వయంగా తనే ట్రాక్టర్లలో తిరుగుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఇంటి ఆడబిడ్డగా ఒక అన్నగా బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా ఇలాంటి విపత్తులు వచ్చినపుడు 1000 మందిలో 100 మందికి కాస్త ఆలస్యంగా సహాయం అందవచ్చునని అందుకు ప్రతిపక్షాలు అవసరమైన రాద్ధాంతాలు చేసి మమ్ములను నిందించడం మాని వారు బాధితులకు తోచిన సహాయ సహకారాలు అందించడమే మానవత్వమని హితవు పలికారు.

## ఆనందం కోసం వాగులు, చెరువుల వద్దకు రావద్దు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ఆనందం కోసం నిండుకుండలా ఉన్న చెరువులు, ఉధృతంగా ప్రవహించే వాగుల వద్దకు వెళ్లవద్దని, ఆనందాలు, విషాదం అయ్యే అవకాశాలు ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ అన్నారు. శనివారం భారీ వర్షాలతో గండిపడ్డ చిన్నకోడేపాక, దమ్మన్నపేట చెరువులను ఎస్‌పి పరిశీలించారు. అనంతరం గణపురం చెరువు చేరుకున్న ఎస్పి మత్తడి, చెరువు కట్టపై పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..మత్తడి, ప్రవాహాల వద్దకు సందర్శకులను అనుమతించ వద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దని అన్నారు. వరదలు, వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పి వెంట భూపాలపల్లి డిఎస్‌పి అద్దూరి రాములు, మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## డయాలసిస్ కేంద్రంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ఎంజిఎం డయాలసిస్ సెంటర్లో సౌకర్యాలు కరువు

సామాన్యులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూలై29 ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా పేరుగాంచిన వరంగల్ ఎంజిఎం హస్పిటల్‌లోని డయాలసిస్ సెంటర్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం వరంగల్ ఎంజిఎం డయాలసిస్ సెంటర్లోని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ వరంగల్ ఎంజిఎం డయాలసిస్ సెంటర్‌కు వచ్చే వారంతా సామాన్య ప్రజలేనని అలాంటి వారిపై నిర్లక్ష్యం సరికాదని అన్నారు.

అకస్మాత్తుగా విధ్యుత్ అంతరాయం కలిగితే జనరేటర్ అందుబాటులో ఉండడం లేదని బాధితులు తెలిపారని నెఫ్రాలజి వైద్యులు అందుబాటులో లేరని అవసర నమిత్తం కెఎంసి నుండి రప్పిస్తున్నారని ఇక మిగతా సమయాల్లో కింది స్థాయి సిబ్బంది నర్స్‌లతో వెళ్లదీయడం భాదాకరం అన్నారు. కనీసం త్రాగే మంచి నీరు కూడా అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయని, సంభందిత అధికారులు డయాలసిస్ సెంటర్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాక

ప్రభాతవార్త- హన్మకొండ:

రేపు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. భారీ వర్షాలతో అతలాకుతమైన జయశంకర్‌భూపాలపల్లి, హనుమకొండ వరంగల్ జిల్లాలో ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించనున్నారు.

జనగామ వార్త

## ఆగస్టు 6న జనగామ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

జనగామ, జూలై 29 ప్రభాతవార్త :



స్వచ్ఛ రైల్వేస్టేషన్‌లో భాగంగా జనగామ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను ఆగస్టు ఆరవ తేదీన ప్రధానమంత్రి మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ మేరకు రైల్వేశాఖ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు జనగామ రైల్వేస్టేషన్ నమూనాను తీర్చిదిద్దడంలో శనివారం స్టేషన్ మొత్తం పరిశీలించారు. ఆరవ తేదీ ప్రారంభోత్సవానికి జిల్లా రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## గ్రామరోడ్డు మరమ్మతులు పనులు చేయించిన సర్పంచ్

చిల్పూర్, జూలై 29 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం చిల్పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ రోడ్డు ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతినడంతో రోడ్డుపై వాహనదారులు ఇబ్బందులు పడుతుండగా గమనించిన సర్పంచ్ రాజ్‌కుమార్ తక్షణమే జేసీబీతో రోడ్డు మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో నారగోని రాజు, డిష్ వెంకన్న, పంతంరాజు, లింగమూర్తి, పంచాయతీకార్యదర్శి అజిజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి

కొడకండ్ల, జూలై 29 ప్రభాతవార్త :



మండలంలోని రామేశ్వరం గ్రామంలో అరుకల దుర్గయ్య రైతుకుచెందిన ఎద్దు విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. ఈసందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ విద్యుత్‌శాఖ వారు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచె నిర్మించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగినట్లు రైతు ఆరోపించారు. తనకు జరిగిన నష్టానికి విద్యుత్ శాఖ వారు చెల్లించాలని కోరారు.

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు

జఫర్‌గడ్, జూలై 29 ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రం పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని తిమ్మంపేట జఫర్‌గడ్ గ్రామాల్లో ముస్లింలు మొహరం పండుగ పురస్కరించుకుని మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ప్రాణత్యాగానికి ప్రతీకగా వారిని స్మరించుకుంటు వారం రోజుల నుంచి భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి పీరీలను శనివారం ఊరంతా ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా భక్తులు పీరీలకు మొక్కులను చెల్లించారు. చిన్నపిల్లలను పీరీల చుట్టూ తిప్పితే ఎటువంటి గాలిసోకదు అని చెబుతారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**-టీయుడబ్ల్యుజే జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో సీఎంకు పోస్టుకార్డులు**

జనగామ, జూలై 29 ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీయుడబ్ల్యుజే(ఐజేయు) యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా టీయుడబ్ల్యుజె శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. గతంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాలల్లోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. అంతేగాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్రంలోని అన్ని కార్పోరేట్ వైద్యశాలలో హెల్త్‌కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పథకాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి సురిగెల భిక్షపతి, జిల్లా కోశాధికారి ఒరుగంటి సంతోష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు హింగె మాధవరావు, సీనియర్ నాయకులు పార్నంది వెంకటస్వామి, సందెన రమేష్, బండి శ్రీనివాస్‌రెడ్డి, దండిగ భాస్కర్, ఏజాజ్, మంగశంకర్, రాజు, సాగర్, శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహాజన్ సంపర్క్ అభియాన్

బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :



మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో సమాజంలోని ముఖ్యమైనవారు రిటైర్డు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, డాక్టర్లు, సంఘ పెద్దలను కలిసి వారిని ఘనంగా సన్మానించినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప తెలిపారు. ఈసందర్భంగా చిన్నరామచర్ల గ్రామం నుంచి మల్లారెడ్డి పురుమ నర్సిరెడ్డి , బచ్చన్నపేట గ్రామానికిచెందిన డాక్టర్ కృష్ణ, బోడకుంటి మల్లయ్య, కొత్తపల్లి రాజయ్య, కృష్ణ శర్మ, వెల్దుర్తి శ్రీనివాస్, వలబోజు శ్రీనివాస్, మచ్చ నరేందరన, పోచన్నపేట గ్రామానికిచెందిన కార్తిక్ శర్మ, కెతోజు భాస్కర్, పులిగిల్ల బాలరాజులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేపీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, గణేష్, గద్దరాజు, పెండ్యం నగేస్, రాంబాబు, రాములు, రవీంద్రచారి, సాంబన్న, సాంబయ్య, భారతీయ జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల వినూత్న నిరసన



జఫర్‌గడ్, జూలై 29 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం 24వ రోజుకు చేరుకుంది. గత 24రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించనందున బర్రెకు వినతిపత్రం అందించిన నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు మండల ఉపాధ్యక్షులు యదనాల క్రాంతికుమార్, మండల కార్యదర్శి వివేకసింగ్, మధు, భిక్షపతి, రబ్బాని, గోపాల్, ఎల్లయ్య, శ్రీను, కుమార్, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులు

కొడకండ్ల, జూలై 29 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట గత 24రోజుల నుంచి నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ సారథ్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దగోని సోమయ్య హాజరై మాట్లాడుతూ 24రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జీపీ సిబ్బంది సమ్మె నిర్వహిస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని, ఒకపక్క ప్రధాని నరేంద్రమోడీ కార్మికులు చేసిన సేవలకు సూచికంగా వారి కాళ్లు కడిగి వారిని ప్రోత్సహిస్తుంటే ఇక్కడ ఉన్న రాష్ట్ర సీఎం కేసీఆర్ జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం దురదృష్టకరం అన్నారు. కార్మికులకు గౌరవ వేతనం పెంచాలని, మల్టీపర్పస్ విధానం తొలగించాలని, కార్మికులు పనిచేస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పదిలక్షలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత ఆరోగ్యభద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి సోమన్న, మహబూబాబాద్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజాల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రాయలపు కన్నయ్య, మండల నాయకులు హరిబాబు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు**



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 29 ప్రభాతవార్త : వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు విమర్శించారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని తిరుమానాథ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన కుంభవృష్టి వల్ల అపారనష్టం జరిగిందన్నారు. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల భారీస్థాయిలో ప్రజలకు ఆస్తినష్టం జరిగిందన్నారు. గత యాభై సంవత్సరాలలో ఈ స్థాయిలో వర్షాలు కురవడం ఎప్పుడు చూడలేదన్నారు. 25మంది మృత్యువాతపడ్డారని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు, పంటపొలాలు ధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ప్రభుత్వ పరంగా వరద నష్టం సవరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి 40వేలు, దెబ్బతిన్న ఇళ్లకు 6లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో 150వేల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంటరీ కోకన్వీనర్ ఇనుగాల యుగందర్‌రెడ్డి, తాళ్లపల్లి సురేష్, శ్రీనివాస్, రడపాక ప్రదీప్, వెంకటస్వామి, తిరుపతి పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

**-స్వామివారికి 40గ్రాముల బంగారు గొలుసు అందించిన భక్తులు**

చిల్పూర్, జూలై 29 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలో శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల నుంచి పట్టణాలనుంచి భక్తులు అధికసంఖ్యలో స్వామివారి వారకళ్యాణానికి హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణ వేడుకల్లో భాగంగా స్వామివారికి హన్మకొండ జిల్లా మడికొండ గ్రామానికిచెందిన ఆమంచ రామకృష్ణ-అశ్విని, వెంకటేశం విజయలక్ష్మీ కుటుంబ సభ్యులు 40గ్రాముల బంగారు గొలుసును మొక్కుబడిగా సమర్పించుకున్నారు. కళ్యాణం అనంతరం కరీంనగర్‌జిల్లా మల్లాపూర్‌కు చెందిన అన్నదాతలు వేల్మల అనంతరామారావు-వసంతదేవి, ఆయన కుమారుడు జగదీశ్వరరావులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, రాజశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

## ఆవుకు వినతిపత్రం అందించిన జీపీ కార్మికులు

బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :



తమకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్నటువంటి సమ్మె శనివారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ఆవుకు వినతిపత్రం అందించి నిరసన వ్యక్తంచేశారు. చాలీచాలని జీతాలతో దుర్భర జీవితం గడుపుతున్న తమను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గ్రామపంచాయతీలో వివిధ శాఖలలో పనిచేస్తునన సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇండ్లు

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 29 ప్రభాతవార్త : ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాల వల్ల మండలంలోని ఇప్పగూడెంలోని కేశబోయిన సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు కూలింది. ఈసందర్భంగా శనివారం బాదితుడు మాట్లాడుతూ తాము నిరుపేద కుటుంబానికిచెందిన వారమని తెలిపారు. ఆ ఇంట్ల తన భార్యతోపాటు కొడుకు ఉంటున్నామని, తమకు తలదాచుకోవడానికి వేరే వసతి లేదని,ఉన్న ఒక్క గూడు కూలిపోయిందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితుడు కోరారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దివ్యాంగులు

పాలకుర్తి, జూలై 29 ప్రభాతవార్త :



మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం టీఆర్‌వీఎస్ దయన్న దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొండయ్య మరణం కుటుంబానికి తీరని లోటు అని, వారి వెంట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగాల వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు మధు, కుటుంబ సభ్యులు జిలకర శ్రీనివాస్, తిరుమల్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొమ్మూరి

బచ్చన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :



ఇటీవల మరణించిన మండలకేంద్రంలోని పందిపెల్లి నర్సిరెడ్డి కోడలు మృతిచెందగా మండలంలోని పోచన్నపేట గ్రామానికిచెందిన సీనియర్ నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి సతీమణి అనారోగ్యంతో మరణించగా వారి ఇరువురి కుటుంబాలను శనివారం పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఓదార్చారు. ఆయనతోపాటు సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగోని బాలకిషన్, వియ్, అమృతరెడ్డి పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహాణ సదస్సు

నర్సింహులపేట,జూలై 29, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక తహశీల్దార్ వివేక్ అన్నారు.శనివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సెప్టెంబర్ 30వరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటరు లిస్టులో సవరింపులు,చేర్పులు,మార్పులను చేసుకోవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొహార్రం వేడుకకు స్థలం కేటాయించాలి

తొర్రూరు రూరల్, జూలై 29, ప్రభాతవార్త



మొహరం పండుగను జరుపుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని గుగులోతు రంష, యాకుబ్, గుంటుక వెంకన్న, డొనుక సోమయ్య, ఎస్‌కె యాకుబ్‌లు కోరారు. శనివారం మండలంలోని అమ్మాపురంలో పీరీల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులాలకు అతీతంగా కొలిచే మొహరం వేడుకకు సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అప్పటి సర్పంచ్ మామిండ్ల రమేష్, ఎంపిటిసి కొత్తూరు యాకలక్ష్మిబ్రహ్మయ్యలు పీరీలు నెలకొల్పేందుకు స్థలం కేటాయిస్తామని హామి ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుదృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి మొహరం పీరీల పండుగను జరుపుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని వారు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాతసాయి తిరుపతిరెడ్డి**

పరకాల, జూలై 29, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని వ్యాపార కూడలి చెంత బురద నిలువగా మొరం పోయించారు. శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన కౌన్సిలర్ మొరం పోయించి బుదర నివారణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో వార్డులో నెలకొన్న డ్రైనేజీ సీసీ రోడ్డు వీది దీపాలు వంటి మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. వార్డు వాసుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అందరి సమిష్టి



కృషితో ఆదర్శవంతమైన వాడిగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వార్డులో ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సఫారి జవాన్, సతీష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా



చిట్యాల/టేకుమట్ల రూరల్, ప్రభాతవార్త

జిల్లాలో వరదల కారణంగా చిట్యాల, టేకుమట్ల మండలాల్లో పలు గ్రామాలలో అధికంగా దెబ్బతిన్న ప్రాంతాలు, ఇండ్లు, రోడ్డు, వంతెనలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో కలిసి పరిశీలించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎస్సారెస్పీ ద్వారా గండి పడిన చెర్లని మళ్లీ నింపే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మోరంచపల్లి రోడ్డు పున:ప్రారంభం అనంతరం వర్షాలతో కోతలకు గురైన చెరువులను ముంపు గ్రామాల ప్రజలను కలెక్టర్ పరిశీలించారు. చిట్యాల మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మొత్తం నీట మునిగిన సందర్భంగా వారికి ఇండ్లను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లపల్లి ప్రజల్ని ప్రజలకు అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు. టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట బ్రిడ్జ్‌ని పరిశీలించి, బ్రిడ్జి ప్రమాదానికి గల కారణాలు క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి ప్రమాద అంచుల్లో ఉన్నందున పోలీస్ అధికారలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలతో జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచన వేయడం జరుగుతుం దని, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహార చర్యల కింద ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపడుతామని తెలిపారు.

## గల్లంతైన వారిలో ఇద్దరి ఆచూకీ లభ్యం..

**-మరో ఇద్దరి కోసం డ్రోన్‌తో సాగుతున్న గాలింపు**

**-కీలకంగా వ్యవహరించిన భూపాలపల్లి పోలీస్**

**-గ్రామమంతా వెదజల్లుతున్న దుర్గంధం**

భూపాలపల్లి రూరల్, జూలై 29, ప్రభాతవార్త



మోరంచపల్లి వరద ఉదృతిలో గల్లంతైన నలుగురిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసులు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాతో జల్లెడ పట్టగా చిట్యాల మండలం ఒడితెల గ్రామ శివారులో గొర్రె ఒదిరెడ్డి(60)మృతదేహం లభ్యమైంది. అలాగే ఎన్ఎం కొత్తపల్లి శివారులో తాళ్ల సమీపంలో గంగిడి సరోజన(60)ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇంకా ఇదే గ్రామానికి చెందిన గొర్రె వజ్రమ్మచ గడ్డం మహలక్ష్మిల ఆచూకీ తెలియాల్సి ఉంది. కాగా, మృతదేహం గుర్తింపులో భూపాలపల్లి సిఐ రాంనర్సింహారెడ్డి కీలకంగా వ్యవహరించారు. డ్రోన్ ఆపరేటర్ సంపత్‌కు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు చేస్తూ మృతదేహాల గుర్తింపులో సఫలమయ్యారు. స్వయంగా మృతదేహాలను ఆయనతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది కూడా మోసుకొచ్చారు.

**-దుర్వాసనతో సతమతం..:**వరద తాకిడి ఘటన నుంచి ఇంకా గ్రామస్థులు బయటపడడం లేదు. చాలా మంది ఆవిదారకర సంఘటననే గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. కట్టుబట్టలు తప్పా మరేమి మిగలకపోవడంతో సర్వం కోల్పోయి సతమతమౌతున్నారు. గ్రామానికి ఇప్పటి వరకు కూడా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. మరోవైపు వరద నీటితో దుర్వాసన వెదజల్లుతుండడంతో గ్రామస్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చాలామంది ఇండ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలో ప్రధాన రహదారి వెంబడే దుర్వాసన వస్తుండడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ ఫౌడర్ చల్లిస్తున్నప్పటికి దుర్వాసన నుంచి మాత్రం ఉపశమనం కలగడం లేదు. ఏమి చేయలేని స్థితిలో గ్రామస్థులు దిగాలు చెందుతున్నారు.

## పోలీస్‌కు సెల్యూట్..

భూపాలపల్లి రూరల్, జూలై 29, ప్రభాతవార్త

జిల్లాలో గురువారం కురిసిన వర్షాలకు మోరంచవాగు ఉధృతంగా ప్రవహించి పక్కనున్న మోరంచపల్లి గ్రామాన్ని నిండా ముంచిన విషయం తెలిసిందే. ఆరోజు వరదలో కొంతమంది కొట్టుకపోయిన వారు జిల్లా పోలీసుల అన్వేషణతో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి భూపాలపల్లి చిట్యాల మండలాల పోలీసులు నిరంతరం పర్యవేక్షించి రెండు మృతదేహాలను గుర్తించారు. మృతదేహాలు పూర్తిగా నీటిలో ఉండడంతో మృతదేహాలను తరలించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో భూపాలపల్లి సిఐ రాంనరసింహరెడ్డి, చిట్యాల ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ వెంకటరెడ్డి, మిట్ట శ్రీను, కొంతమంది యువకుల సాయంతో మృతదేహాలను ఒక కర్రకు కట్టుకొని సుమారు మూడు కిలోమీటర్లు పొలాలలో నడుచుకుంటూ తీసుకు వెళ్లారు. అక్కడికక్కడే ప్రభుత్వ డాక్టర్‌లు వచ్చి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు.



## ఎమ్మెల్యే గండ్ర సుడిగాలి పర్యటన

**-వరద ప్రాంతాలకు ద్విచక్ర వాహనంపై సాగిన పర్యటన**

చిట్యాల, జూలై 29, ప్రభాతవార్త



మండలంలో ఇటీవల కురిసన భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలకు గురైన వెంచరామి,అందుకుతండ, చైన్‌పాక గ్రామాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ద్విచక్ర వాహనంపై మూడు గ్రామాలను చుట్టూ ముట్టిన ఎమ్మెల్యే తెగిన కల్వర్ట్‌లను దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. వరద బాధితులను సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ సాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీడబ్ల్యూయూ మహాసభలు జయప్రదం చేయాలి

**-మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటసీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 29 :



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మణుగూరు బ్రాంచి 12వ మహా సభలను జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటసీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 4న పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్యలు హాజరవుతారని అన్నారు. మణుగూరు ఏరియా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. యూనియన్ నాయకులు బి.వీరస్వామి, ఆవుల నాగరాజు, మేకల ఈశ్వర్, గోపిశెట్టి శివయ్య, సురేందర్, శ్రీనివాసరావు, పుల్లారావు, గొప్ప సుధాకర్, రవికుమార్, యోహాన్, శంకర్‌రావు, మల్లేష్, గణపతి, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాదితులను ఆదుకోవడంపె ప్రభుత్వం ఇంత వరకు ఒక ప్రకటన చేయలేదు

**- వరదల్లో చనిపోయిన బాదిత కుటుంబారికి 20లక్షల ఆర్ధిక సహాయం అందించాలి**

**-నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- హన్మకొండ:



వరద బాదితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఇంత వరకు ఒక్క ప్రకటన కూడా చేయలేదని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరదల్లో చనిపోయిన బాధిత కుటుంబానికి రూ.20లక్షలు ఆర్థిక సహాయం అందించాలని, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అవగాహర రాహిత్యమే నేడు ఈ పరిస్థితికి ప్రధాన కారణమన్నారు. వరద భీభత్సంతో ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు, వ్యాపారులను ఎంత నష్టం జరిగిందో అధికారులచే అంచనా వేసి వారికి నష్టపరిహారం చెల్లించాలని ఇమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ అనుచరులు నాలలు, చెరువులు ఎఫ్‌టిఎల్ భూములపై అక్రమంగా కట్టడాలు, భూకబ్జాలు చేయడం వల్లనే కదా ఈ రోజు ఈ దుస్తితికి కారణమన్నారు. మీరు ఎందుకు భూకబ్జాలు చేసిన వారిపై అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అంటేనే దీనిలో మీకు భాగం ఉందని అర్ధమవుతుంది. వరదలు రావడం పూర్తిగా మానవ తప్పిదం వల్లనే జరిగిందన్నారు. భారీ వర్షాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ మూడు రోజులు ముందుగానే ముందస్తుగా హెచ్చరించినా ఎంఎల్ఆర్ఏ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ రోజు నగర ప్రజలకు ఈ దుస్థితి పట్టిందన్నారు. ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అవగాహన రాహిత్యం. నేడు ఈ పరిస్థితికి ప్రధాన కారణమన్నారు. నాలాలపై అక్రమ కట్టడాలు, సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతోనే వర్షాకాలంలో కాలనీలు మునుగుతున్నాయి. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. పాలకుల నిర్లక్ష్యం అధికారుల చేతగాని తనంతో బాధితులకు ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజల యొక్క కష్టాలను అర్థం చేసుకొని కాలనీలకు శాశ్వత పరిష్కారం చేపట్టి వాళ్లకు జరిగిన నష్టానికి అధికారులచే అంచనా వేయించి నష్టపరిహారం చెల్లించాలని, లేని యెడల ఎమ్మెల్యే ఇంటిముందు చావుడప్పు వాయిస్తామని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌ను ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, నేషనల్ ఎస్సీ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ డా.పి.అనిల్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డా.పి.రామకృష్ణ, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, సల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిఐ

గార్ల, జులై29 ప్రభాతవార్త:



గార్ల బయ్యారం సిఐగా కోట బాబురావు నూతనంగా పదవీ బాద్యతలు స్వీకరించిన అనంతరం గార్ల పోలీస్‌స్టేషన్‌ను శనివారం సందర్శించారు. ఆయన పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలను తెలుసుకొని తగు సలహ సూచనలు చేశారు. అనంతరం మర్రిగూడెం క్రాస్‌రోడ్డులో నిర్వహించిన వాహనాల తనిఖీలో ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బందితో కలిసి వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను తనిఖీచేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పని సరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. అనంతరం వరదనీటి ప్రవాహం తెలుసుకోవడానికి సమీపంలోని చెక్‌డ్యాంను సందర్శించి పాఖాలయేటి వరదనీటిని పరిశీలించారు. పూర్తిగా వరద ప్రవాహం తగ్గకుండా చెక్‌డ్యాం మీదుగా రాకపోకలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై బాణోత్ వెంకన్న, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితంగా సాధారణ ప్రసవాలు

గార్ల, జులై29 ప్రభాతవార్త:



ఎటువంటి ఆపరేషన్ లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా నిర్వహించే సాధారణ ప్రసవాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు కోరారు. శనివారం స్థానిక ఆసుపత్రిలో మండల పరిధి పూమ్యతండా గ్రామానికి చెందిన కేతావత్ నవ్య అనే గర్భిణీ స్త్రీకి సుఖవంతంగా సాధారణ ప్రసవం చేసి కెసిఆర్ కిట్టును అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్రప్రభుత్వం వైద్యరంగంలో విప్లవాత్మకంగా మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, మెరుగైన నాణ్యమైన వైద్యం ఉచితంగా లభిస్తుందని, ప్రవేటు ఆసుపత్రులలో వేలరూపాయలు ఖర్చుపెట్టి వ్యయప్రయాసాలకు లోనుకాకుండా ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పద్మ, విజయలక్ష్మీ, తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి

గార్ల, జులై29 ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా కురిసిన భారివర్షాలకు మండల కేంద్రంలోని పుట్టకోటలోని రామాలయం వీధిలో నిరుపేద కుటుంబానికి చెందిన మన్న ప్రసాద్‌కు చెందిన పూరి గుడిసే, పెంకుటిల్లు కాస్త నానిపోయి కూలీపోయింది. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లి వికలాంగురాలైన చెల్లెను మేదరబుట్టలు, చాటలు, తినుబండారాలు అమ్ముకుంటు పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో గత మూడు సంవత్సరాల క్రితం తల్లికూడ చనిపోవడంతో చెల్లికి అన్నితానై సక్రమంగా లేని పూరి, పెంకుటిల్లులోనే తలదాచుకుంటుండగా ఆకొద్దిపాటి ఇల్లుకాస్త వర్షాలకు నానిపోయి కూలీపోయింది. ఆశ్రయాన్ని కోల్పోయిన మాకుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, గృహలక్ష్మీ పథకం కింద ఇల్లు నిర్మించిఇవ్వాలని ప్రసాద్, తనచెల్లి కళావతి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## కక్ష్యసాధింపు చర్యలు విడనాడాలి

గార్ల, జులై29 ప్రభాతవార్త:

గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులు గత మూడువారాలకు పైగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పోకుండా తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్మికుల యూనియన్ రాష్ట్రనాయకులు బండ్ల అప్పిరెడ్డి,లు డిమాండ్ చేశారు. రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరాన్ని సందర్శించి అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరతు ద్విచక్రవాహనాలపై పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు పిడమర్తిదాసు, పిడమర్తి రమేష్, సైదులు, కిషన్, రాంబాబు, నరేష్, భద్రు, శ్రీను, దయాకర్, సుధాకర్, మద్దతు పలికినవారిలో రేకంశ్రీను, మల్లయ్య, వెంటున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మోహరం



మహబూబాబాద్, జూలై29, ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రతీకగా మోహరం పండుగ నిలుస్తుందని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం మోహరం పండుగను పురస్కరించుకొని పీరీల ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్లాం దర్మ సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం అస్సెన్ హుస్సెన్ ఆయన అనుచరులతో చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పిరీల పండుగను జరుపుకుంటారన్నారు. గత తొమ్మిది రోజులు నుండి కన్నుల పండుగగా చేసుకుంటున్న పిరీల పండుగ చివరి రోజు అయిన పదొవ రోజున ఊరేగింపుగా వెళ్లి మొదటిరోజున ఎక్కడి నుండి తెస్తారో అట్టి స్థలంలోకి తీసుకెళ్లి అక్కడ ఉంచుతారు దీంతో మోహరం పండుగ పూర్తయినట్లు అవుతుందని అంటుంటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.ఆరుణ్, ప్రసాద్ నాయక్, రమేష్‌నాయక్, వెన్నమల్ల వెంకటస్వామి, కత్తిస్వామి, శ్రీపాల్‌రెడ్డి, రియాజ్ అన్సారి, వంశీనాయక్, సత్య మనోరమ్మ, వీరేందర్, విష్ణు, నరేష్, శ్రీనివాస్, రాము, విజయ, అరుణ్‌నాయక్, ఫరూక్ పాల్గొన్నారు.

## రాంచంద్రయ్య సేవలు మరువలేనివి

మహబూబాబాద్ రూరల్, జూలై29, ప్రభాతవార్త



దేశెట్టి రాంచంద్రయ్య సేవలు మరువలేనివని టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన ఇంటికి వెళ్లి రాంచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పిల్లి సుధాకర్, కె.సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వికలాంగుల హామీలను నెరవేర్చాలి

కురవి, జూలై29, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ఎస్‌డి ఖాజా డిమాండ్ చేశారు. శనివారం పాషిని మల్లయ్య అధ్యక్షతన మండలంలోని నల్లెల గ్రామకమిటీ



సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులకు వెంటనే అప్పగించాలన్నారు. సకలాంగులకు ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాల్లో 5శాతంకేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. వికలాంగుల రోస్టర్ 10లోపు లేకపోవడం వలన నిరుద్యోగ వికలాంగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీచేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్‌లు మంజూరు చేయాలని, దలితబంధులో వికలాంగులకు 5శాతం కేటాయించాలన్నారు. జిల్లాలోని వికలాంగుల కుటుంబాలకు అంత్యోధయ కార్డులు జారీచేసి ప్రతి కుటుంబానికి 35కేజీల బియ్యం అందించాలని, త్వరలో అమలు చేయనున్న గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో రామయ్య, సీతయ్య, బంగారి, వెంకన్న, సుశీల, ఎల్లమ్మ, ఉప్పలయ్య, రమణచారి, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టనివారణ చర్యలు చేపట్టాలి

సీరోలు, జూలై29, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టనివారణ చర్యలు చేపట్టాలని బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వర్షప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ ఇలాంటి వర్షాలు రాలేదని అన్నారు. భారీ వర్షాలకు రోడ్లు తెగిపోయాయని, వెంటనే మరామత్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

------

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## నియోజకవర్గ అభివృద్ధికి రూ.115.25కోట్లు



మరిపెడ, జూలై29, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు సుమారు 115.25కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల, గ్రామాలలోని లింక్‌రోడ్లు, బిటిరోడ్లు, అంతర్గత సీసీరోడ్లకు నిధులు, ఉల్లెపల్లి నుండి మన్నెగూడెం గ్రామానికి నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.15కోట్లు, మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో 100పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.36కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అతిత్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులకు అడిగిన వెంటనే నియోజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు మంజూరుచేసిన సిఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, ఎ1 కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే ముస్లిం,మైనార్టీల అభివృద్ధి



మరిపెడ, జూలై29, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీతోనే ముస్లిం,మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మరిపెడ పట్టణ బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. శనివారం ఉగ్గంపల్లిలో డిఎస్ రెడ్యానాయక్ నివాసంలో, జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు నివాసంలో మున్సిపాలిటి కోఆప్షన్‌సభ్యులు మక్సుద్, హుస్సెన్ ఆధ్వర్యంలో ముస్లింలు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరిపెడ కేంద్రంలో 30పడకల ఆసుపత్రి నుండి 100పడకల ఆసుపత్రిగా అప్‌గ్రెడ్ కావడం ఎమ్మెల్యే కృషితోనే సాధ్యమైందన్నారు. అనంతరం మరిపెడ నుండి హజ్‌యాత్రకు వెళ్లి వచ్చిన అబ్దుల్ సత్తార్, అబ్దుల్ జబ్బార్, మోహమూద్‌లు ఎమ్మెల్యే రెడ్యానాయక్, నవీన్‌రావు, గుగులోతు వెంకన్న, ఆయుబ్‌పాషాలకు హాజ్‌యాత్ర నుండి తెచ్చిన ఫలాలను వారికి అందజేశారు. హాజ్‌యాత్రకు వెళ్లివచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీ జహంగీర్, మజీద్ సదర్‌రజబ్‌అలీ, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్, మండల మైనార్టీ వైస్‌ప్రసిడెంట్ షాబుద్దీన్, అబ్దుల్ సత్తార్, సయ్యద్ అవేజ్, సాజీద్, ఇమామ్ హుస్సెన్, గౌస్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సైగా శ్యాంసుందర్

మహబూబాబాద్, జూలై29, ప్రభాతవార్త



మహబూబాబాద్ పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా పి.శ్యాంసుందర్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాద పూర్వ కంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. 1984బ్యాచ్‌కు కానిస్టేబుల్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందుతూ శాయంపేట, పరకాల, ఇంతిజార్గంజ్, ఖానాపుర్, ఎటూరునాగారం, డోర్నకల్‌లో విధులు నిర్వహించారు.

# కరెంట్‌లేక ఇబ్బందులు పడ్తున్నాం : గిరిజన రైతులు

**నిర్లక్ష్యపు విద్యుత్ అధికారులపై చర్య తీసుకోవాలి**

నెల్లికుదురు, జూలై 29, (ప్రభాతవార్త)

మండలంలోని మేచరాజుపెల్లి శివారు పడమటిగడ్డతండ, సపావత్ తండా, టిజి తండాల్లో గత నాలుగు రోజులుగా కరెంట్‌లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్తున్నామని రైతులు గుగులోతు రాజేందర్, గుగులోతు నిమ్మ, ఆజ్మీర దస్రు, గుగులోతు మాన్యలు ఆవేదన వ్యక్త చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ...గత నాలుగు రోజులుగా తండాల్లో ఇంటి కరెంట్ కానీ, బావుల కరెంట్ కానీ లేక పోవడంతో కనీసం తాగడానికి మంచినీరు, పరిస్థితి చెప్పుకోవడానికి సెల్ చార్జింగ్ పెట్టుకోలేని పరిస్థితి నెలకొందన్నారు.



దీనికి తోడు ఇంటిలో కరెంట్ లేకపోవడంతో పాములు, తేళ్ళ భయం ఎక్కువౌతుందన్నారు. అదే విదంగా బావుల వద్ద కరెంట్ లేకపోవడంతో నాటుకోసం వర్షాన్ని ఆసరాగ చేసుకుని దున్నిన దుక్కులు ఎండిపోతున్నాయని, దీనితో సమయానికి నాటు వేయకపోవడంతో పంటనష్టం జరిగే ప్రమాధం ఉందన్నారు. మా తండాలకు కరెంట్ రావడం లేదని సంబందిత ఎర్రబెల్లిగూడెం సబ్‌స్టేషన్‌కు తెలియచేయడంతో పాటు మా గ్రామ లైన్‌మెన్‌కు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుని విద్యుత్‌ను అందచేయాలని కోరుతున్నామన్నారు.

## తొర్రూరు వార్త

## మాజీ ఎంపిటీసి భౌతికదేహానికి నివాళ్ళు

నెల్లికుదురు, జూలై 29, (ప్రభాతవార్త)



మండలంలోని ఎర్రబెల్లిగూడెం మాజీ ఎంపిటీసి బొమ్మెర సుజాత (50) అనారోగ్యంతో శనివారం ఆకాల మృతిచెందడంతో, విషయం తెలుసుకున్న ప్రస్తుతం ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, ఎర్రబెల్లిగూడెం సర్పంచ్ బొమ్మెర అశోక్‌తోపాటు పలువురు స్థానిక నాయకులతో కలిసి మృతురాలు భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.

## నల్లబెల్లం పటిక పట్టివేత : ఎక్సైజ్ సిఐ

తొర్రూరు, జూలై 29, (ప్రభాతవార్త)



అక్రమంగా కారులో తరలిస్తున్న నల్లబెల్లం, పటిక, గుడుంబాను స్వాధీనం చేసుకుని నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సిఐ భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి పెద్దవంగర మండలం ఎల్‌బి తండాకు చెందిన జాటోతు రాజు హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి నల్ల బెల్లం, పటిక, గుడుంబా తీసుకువచ్చి సమీప తండాల్లోకి అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా చేసిన దాడుల్లో 600 కేజీల నల్ల బెల్లం 80 కేజీల పటిక, 40 లీటర్ల గుడుంబాను పట్టుకున్నామని తెలిపారు. అదేవిధంగా తండాల్లో గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బెల్లం, పటిక వాహనాన్ని సీజ్ చేసి రాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఎక్సైజ్ ఎస్‌ఐ రవళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి, జూలై 29, (ప్రభాతవార్త)



మండలంలోని అయ్యగారిపల్లి, కోమటిపల్లి, ఇనుగుర్తి గ్రామాలకు చెందిన మద్దికుంట్ల ఎల్లమ్మ, వల్లముల కోమురయ్య కుటుంబాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పరామర్శించి, మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఇనుగుర్తి గ్రామానికి చెందిన సరూపకు సిఎం రిలీఫ్‌నిధినుండి మంజూరైన రూ.35వేల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి రావుల శ్రీనాద్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, మార్కెట్ చైర్మెన్ నీలం దుర్గేష్, సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి, శోభన్‌లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి యువకుడు మృతి

నర్సింహులపేట, జూలై 29, (ప్రభాతవార్త)



పురుగుమందు తాగి యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మర్రి ఉమేష్ (28) మద్యానికి బానిసై జీవితంపై విరక్తిచెంది పురుగుల మందు తాగి మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తల్లి వీరసోమక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు, జూలై 29, (ప్రభాతవార్త)



రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జిపి కార్మికుల సమస్యలపై చర్చించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం అధ్యక్షుడు సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దీక్షా శిబిరంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 24 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిపి కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు సంతోష్, యాకయ్య, మహేష్, రామ్‌రెడ్డి, వేణు, సుధాకర్, శ్రీధర్, జిపి సిబ్బ ంది నర్సయ్య, పద్మ, సునిత, ఎల్లయ్య, మహేందర్, మైబు, ఎల్లయ్య, యాదగిరి, యాకన్న, సోమన్న, పద్మ, వెంకటమ్మ, నాగమ్మ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

తొర్రూరు రూరల్, జూలై 29, (ప్రభాతవార్త)

నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనందించాలని బిజెపి మండల అధ్యక్షుడు బోచ్చు సురేష్ అన్నారు. శనివారం మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన మండి ఐఐటీలో సీటు సాదించిన సందర్భంగా ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిమకు కొదవ లేదని, వారి వెన్నుతట్టి ప్రోత్సాహం అందిస్తే మట్టిలో మాణిక్యాలు జాతిరత్నాలుగా ఎదుగుతారని తెలిపారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ కష్టపడి చదువుకొని హిమాచల్‌ప్రదేశ్‌లో ఐఐటి సీటు సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కనభర్చిన నిరుపేద విద్యార్థులకు పూర్తిస్థాయిలో అన్నిరకాల ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసల శ్రీమాన్, పల్లెకుమార్, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాజకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పొలాల్లో ఇసుక మేటలు, దెబ్బతిన్న పంటలు

నెల్లికుదురు/నర్సింహులపేట, జూలై 29, (ప్రభాతవార్త)



ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వేసుకున్న వరినాట్లు తదితర పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకేరువాగు పరివాహక ప్రాంతంలో వందలాగి ఎకరాల్లో ఇసుక మేటలు వేసినట్లు రైతులు తెలుపుతున్నారు. కాగ నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు బరిగెల సమ్మయ్య తాను ఏడు ఎకరాలు అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టి వరినాటు వేసుకున్నానని, కానీ నేడు ఈ ఆకాల వరుద ఉద్ధృతికి పోలంలోకి నీరు చేరి ఇసుకమేటలు వేయడంతో తాను ఏమిచేయాలో తెలియని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతుండగా, నర్సింహులపేట మండలానికి చెందిన రామన్నగూడెం రైతు కొండేటి రణధీర్‌రెడ్డికి చెందిన ఐదు ఎకరాల్లో నాటు వేయగా ఇసుక మేటలు వేశాయని దీనితో తీవ్ర నష్టం జరిగిందని, అంతే కాకుండా పలువురు రైతుల విద్యుత్ మోటర్లు నీటిలో కొట్టుకుపోయాయని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని ఇంద్రారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

నర్సింహులపేట, జూలై 29, (ప్రభాతవార్త)

జర్నలిస్టుపై దాడిచేయడం హేయమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జర్నలిస్టు నగేష్‌పై దాడికి నిరసనగా జర్నలిస్టుతోపాటు కులసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి, దాడికి కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అప్రమత్తంగా వ్యవహరించిన అధికారులు





గూడూరు, జూలై 29, ప్రభాతవార్త

ఎడతెరిపిలేకుండా వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాల వల్ల మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. వర్షం కురిసినన్ని రోజులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టారు. ఒకవైపు వర్ష ప్రభావానికి సంబంధించి ప్రజలను అప్రమత్తం చేస్తూ మరోవైపు సహాయక చర్యలు చేపడుతూ నిరంతరం శ్రమించారు. తహసిల్దార్ అశోక్ కుమార్, సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్, ఎంపీడీఓ రోజారాణిలు మండలంలో వర్షాలు ప్రారంభమైన రోజు నుండే తమ పర్యవేక్షణను ప్రారంభించారు. ఏ గ్రామంలో సమస్య ఏర్పడినా ఈ అధికారులు తక్షణం స్పందించి ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలకు శ్రీకారం చుట్టారు. పోలీసు అధికారులు మారు మూల అటవీ ప్రాంతంలో ఉన్న తిమ్మాపురం గ్రామానికి కూడా వెళ్లే ప్రయత్నం చేసారు. మధ్యలో వాగు ఉధృతంగా ప్రవ హించడంతో అక్కడికే చేరుకున్న గ్రామస్తులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వరదనీటి వల్ల ప్రమాదం ఏర్పడే ప్రాంతా లన్నింటినీ సందర్శించిన అధికారులు ప్రజలు అటువైపుగా వెళ్లకుండా చూసారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లల్లోకి వర్షపు నీరు వెళ్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టారు. కాలువల వద్ద వరదనీటిలో చేపలు పట్టేవారికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చి ఆ పనిని విరమింపజేసి ఇళ్లకు పంపించారు. రహదారులపై చెట్లు కూలి పడితే అక్కడికి వెళ్లి స్థానిక ప్రజలతో పాటు స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించిన వాగుల వద్ద ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి ప్రమాద ఘటనలకు తావివ్వకుండా చూసుకున్నారు. మొత్తానికి వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టిన అధికారులను మండల ప్రజలు అభినందించారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడి ఆర్థిక సాయం

గూడూరు, జూలై 29, ప్రభాతవార్త



పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కొత్తూరు లక్ష్మి (విఆర్ఎ) ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబానికి స్థానిక విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు రూ.3వేల ఆర్థిక సాయమందించాడు. తనకొచ్చే కొద్దిపాటి పెన్షన్ డబ్బుల్లోనే గత కొంత కాలంగా పలువురికి సాయపడుతున్న వెంకటేశ్వర్లు శనివారం కూడా ఈ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చదువాల వీరస్వామి, పత్తెం ఉపేందర్, ఓస రమేష్, యాకస్వామి, వెంకన్న, సతీష్, రవి, వెంకన్న, నవీన్, ఎల్లయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## లైన్‌తండా రోడ్డుపూఐ ధ్వంసమైన కల్వర్టు

గూడూరు, జూలై 30, ప్రభాతవార్త



మండలంలోని కోబల్‌తండా గ్రామపంచాయతి పరిధిలోని మూడు గుడిసెల లైన్‌తండాకు వెళ్లే దారిలో ఉన్న కాజ్‌వే భారీ వర్షాల వల్ల వచ్చిన వరద ప్రభావానికి ధ్వంసమైంది. వర్షం పడినపుడల్లా ఈ కల్వర్టుపై నుండి కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. గతంలో కూడా ఈ కాజ్‌వే దెబ్బతినగా తిరిగి మరమ్మతులు చేపట్టారు. మళ్లీ ఈ వర్షాలకు వచ్చిన వరదతో కాజ్‌వే మరోమారు ధ్వంసమైంది. దాని సమీపంలోని బిటి రోడ్డు కూడా ధ్వంసమై కంకరతేలి గోతులు పడింది. బిటి రోడ్డును పునరుద్దరించి కాలువపై లోలెవల్ కాజ్‌వే కాకుండా హైలెవల్ కాజ్‌వే నిర్మించాలని, ప్రతియేట వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలిగించాలని ఆయా తండాలవాసులు విజ్ఞప్తి చేసారు. లోలెవల్ కాజ్‌వే మీదుగా కాలువ నీళ్లు ప్రవహిస్తే మండల కేంద్రానికి తండాలతో సంబంధాలు తెగిపోతాయని, మొన్నటి వర్షాలకు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై ధృష్టి సారించి తండా వాసుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే

కేసముద్రం, జూలై 29, ప్రభాతవార్త



మండలానికి చెందిన 18 మందికి సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ లబిదారులకు అందజేసారు. ఈమేరకు కేసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చెక్కుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందుకునే విధంగా ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికసాయ మందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన బలరాంనాయక్

కేసముద్రం, జూలై 29, ప్రభాతవార్త

వారం రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు కేసముద్రం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిన నివాస గృహాలు, దుకాణాలను మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్ ధృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు చేపట్టేలా కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితులు తలెత్తాయని ఆరోపించారు. ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండేవి కాదని అన్నారు. వరదనీటిలో మునిగిన షాపు యజమానులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు చిదురాల వసంత్‌రావు, బాలునాయక్, తాజుద్దీన్, అల్లం గణేష్, ముజ్జు, విక్కి, రామచంద్రు, రాంబాబు, ప్రేమ్, రషీద్‌ఖాన్, అజిత్‌రెడ్డి, సమీర్, సేవల్, తరుణ్ పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## సర్పంచ్ వన్‌మ్యాన్ సర్వీస్

గూడూరు, జూలై 29, ప్రభాతవార్త



ఒకవైపు సిబ్బంది నిరవధిక సమ్మె...మరో వైపు జోరు వానలు...భారీ వర్షాల కారణంగా పట్టణం జలమయం కాగా కొన్ని ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో పాటు రోడ్లపై కూడా మోకాలు లోతు నీళ్ల నిలిచాయి. దీంతో సర్పంచ్ రమేష్‌నాయక్ స్వయంగా రంగంలోకి దిగి అవసరమైన చర్యలు చేపట్టారు. వారం రోజుల పాటు కురిసిన వర్షాల కారణంగా అన్నిరోజులు ఏదో ఒక ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సిబ్బంది అందుబాటులో లేకున్నా ఆయా ప్రాంతాలను సందర్శించిన సర ్పంచ్ జెసిబి సాయంతో కాలువలు కొట్టించి నీటి నిల్వలను తొలిగించారు. వర్షాల ప్రారంభమైన మొదటి రోజే పంచాయతి శివారులోని కేశ్యాతండాలో రోడ్డుపై భారీగా నీళ్ల నిలిచి అవి ఇళ్లల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలుసుకున్న సర్పంచ్ హుటాహుటిన అక్కడికి చేరుకొని నీళ్లను క్లియర్ చేయించారు. గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాల్లోని వివిధ కాలనీల్లో ఎక్కడ వర్షపు నీటితో ఎక్కడ ఇబ్బంది తలెత్తినా వెంటనే స్పందించిన సర్పంచ్ వెంటనే చర్యలు చేపట్టారు.

## పంచాయతి కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

గూడూరు, జూలై 29, ప్రభాతవార్త



మండలానికి చెందిన పంచాయతి ఉద్యోగులు, కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కొరకు గూడూరులో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. తమ సమ్మెలో భాగంగా పలు రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న పంచాయతి కార్మికులు శనివారం కూడా సమ్మె శిబిరం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన తెలిపారు. తమకు ఉద్యోగ భధ్రత కల్పిస్తూ కనీసవేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం తమ పట్ల బెదిరింపు ధోరణులకు పాల్పడకుండా మానవీయ కోణంలో ఆలోచించి తమ కోర్కెల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు గోపాల్, వెంకటయ్య, మొయినొద్దీన్, సత్యనారాయణ, ఉప్పలయ్య, ముత్తయ్య, ఐలయ్య, వెంకటేష్, వెంకటయ్య, లక్ష్మయ్య, వీరమల్లు, రాజు, వెంకన్నలతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు తక్షణమే చేయాలి - భీంపాక సైదులు

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని పోతినేని పల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం 2016లో మోత్కూర్ పిడబ్ల్యూడి రోడ్ నుండి గ్రామంలోని 1.6 కిలోమీటర్ల బిటి రోడ్డును వేశారు, కానీ భారీ వర్షాలు, నాణ్యతాలోపాల కారణంగా ఇప్పుడు ఆ రోడ్డు గుంతలమయంగా మారి గ్రామస్థులు ఇబ్బందులు ఓదుర్కొంటున్నారని అధికారులు తక్షణమే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు కోరారు.మోత్కూరు నుండి ఎ.పి.లింగోటం గుండా విజయవాడ జాతీయ రహదారి చేరుకోవడానికి ఇది దగ్గరి మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి కాబట్టి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

# అభివృద్ధిలో తెలంగాణే దేశంలో నెంబర్‌వన్

## పథకాలలో, ప్రగతిలో మన రాష్ట్రమే దేశానికి ఆదర్శం
## మహిళలతో ముఖాముఖి అయిన మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త- హన్మకొండ:**
శబాష్! మీ పని తీరు అద్భుతంగా ఉంది. మీ అనుభవాలను, నిర్వహణ సామర్థ్యాలను కలిపి, దేశంలోని మిగత మహిళా సంఘాలకు ఇస్తున్న శిక్షణ గొప్పగా ఉంది. ఇంత గొప్ప కార్యాన్ని నిర్వర్తిస్తూ, దేశానికి ఆదర్శంగా నిలిచిన మహిళ మణులందరికి అభినందనలు... అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందించారు. ఇటీవల లడక్ వెళ్లి అక్కడ శిక్షణ ముగించి వచ్చిన హనుమకొండకు చెందిన పేదరిక నిర్మూలన సంస్థ ఓరుగల్లు మహా సమాఖ్యకు చెందిన 15 మంది మహిళలతో మంత్రి హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ముఖాముఖి అయ్యారు. వారితో గంటన్నరపాటు చర్చించారు. సాధించిన ప్రగతిన చూశారు. వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వారు శిక్షణ ఇస్తున్న తీరు తెన్నులను అడిగి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఏండ్లుగా వారు నిర్వహిస్తున్న శిక్షన పద్దతలును కూడా తెలుసుకున్నారు. వారిని శభాష్! మీ పని తీరు బాగుంది. మీరు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారంటూ అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వారి వారి అనుభవాలను మంత్రికి వివరించారు. మంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన 10 ఉత్తమ ప్రగతి సాధించిన ఆదర్శ సంఘాలతో కలిపి ఓరుగల్లు పరస్పర సహాయక సహకార మహాసమాఖ్యగా ఏర్పడింది. 18 ఏండ్లుగా ఈ సమాఖ్య పనిచేస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధుల ఏర్పాటు ద్వారా పేదరిక నిర్మూలన, మహిళల ఆర్థికాభివృద్ధి కృషి చేస్తున్నాయి. 2015లో ఈ సమాఖ్య తెలంగాణలో ఏకైక జాతీయ స్థాయి మానవ వనరుల సంస్థగా జాతీయ గుర్తింపును పొందింది. ఈ సంస్థలోని దాదాపు 460 మంది రిసోర్స్ పర్సన్స్ తగు శిక్షణ పొంది దేశంలోని వివిధ రాష్ట్రాలలో తమ అనుభవాలను రంగరించి శిక్షన ఇస్తున్నారన్నారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ అప్పట్లో ఎన్టీ రామారావు డ్వాక్రా సంఘాలను పెట్టారు. వాటిని సీఎం కేసిఆర్ బలోపేతం చేశారు. అప్పట్లో అతి కొద్ది మొత్తం పొదుపు చేయడంతో ప్రారంభమై ఇవ్వాళ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 4,35,364 స్వయం సహాయక సంఘాలతో 45,60,518 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారన్నారు. దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున సంఘటితమైన మహిళలు తెలంగాణలో తప్ప ఎక్కడ లేదరన్నారు. ఓరుగల్లు మహిళా సమాఖ్య ఇదే పనితీరును కొనసాగిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పి ఇంచార్జి సీఈవో, వరంగల్ డిఆర్‌డీవో సంపత్‌రావు, సెర్ప్‌కు చెందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఓరుగల్లు మహాసమాఖ్యకు చెందిన మహిళలు రిసోర్స్ పర్సన్స్, సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, రాష్ట్ర స్థాయి కమ్యూనీటీ ట్రైనర్స్, ప్రొఫేషనల్ రిసోర్స్ పర్సన్స్, ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ సర్వేక్షన్ బృందాల మెప్పు పొందాలి




**మహబూబాబాద్,ప్రభాతవార్త**
స్వచ్ఛసర్వేక్షన్ నిర్వహణ తీరు పరిశీలనకు జాతీయ స్వచ్ఛ భారత్ మిషన్ బృందాలు తనిఖీ చేపడుతున్నందున బృందాల మెప్పు పొందేలా నిర్వహణ తీరు ప్రత్యక్షంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం రాత్రి ఐడిఒసిలోని కలెక్టర్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పంచాయతీలో చేపడుతున్న కార్యక్రమాల ప్రొఫైల్ తయారుచేయాలని నిర్వహణ తీరుపై ప్రతిరోజు రిజిస్టర్ మెయింటెన్ చేయాలన్నారు. వీడియోలు, ఫోటోలు తీయించాలన్నారు. ట్రాక్టర్‌లకు మైకులు ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రచారం చేయడం దగ్గరి నుండి ప్రతిరోజు లభించే తడిపొడిచెత్త లెక్కింపు చేయాలని, సెగ్రిగేషన్ చేసిన అనంతరం పొడిపై వచ్చే ఆదాయం తడిచెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేసి విక్రయించాక వచ్చే ఆధాయం రశీదులతో సహా భద్రపరుచాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో సీసీరోడ్లు, మెటల్‌రోడ్లు, కచ్చారోడ్లు, బిటిరోడ్ల లెక్కింపు ఉండాలని వాటి వైశాల్యం కూడా నమోదు చేయాలన్నారు. గ్రామస్థాయిలో స్వచ్ఛత సర్వేక్షణపై ప్రజల అవగాహన కొరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాల నిర్వహణ తీరు వివరించేందుకు ర్యాలీలు చెపట్టాలన్నారు. వాటన్నింటిని ఫోటోలు తీసి ఆల్బమ్ చేసి డాక్యుమెంటరీగా తయారుచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లాపరిషత్ సీఈవో రమాదేవి, డిఆర్డివో సన్యాసయ్య, పంచాయతీ అధికారి నర్మద, మహిళ శిశుసంక్షేమశాఖ అధికారిని హైమావతి, ఎంపిడివోలు దన్‌సింగ్, చలపతిరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 31న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఈనెల 31వ తేదీ(సోమవారం) నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతులు ఉన్నందున జిల్లాస్థాయి అధికారులకు మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినందున సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# శ్రీ సోమేశ్వర ఆలయంలో
# జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పూజలు

**పాలకుర్తి, జూలై 29 ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం జనగామ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ ఏలె బాలకృష్ణ-నాగసుప్రియ దపంతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా వారిని అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు గండిని పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త- హన్మకొండ:**
వరంగల్ భద్రకాళి చెరువుకు గండి పడింది. భద్రకాళి చెరువు ఒక్కసారిగా గండిపడడటంతో పోతననగర్, సరస్వతినగర్ కాలనీలకు వరద నీరు చేరుతోంది. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరళించారు. భద్రకాళి కట్ట సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాపువాడ ప్రజలను సైతం అప్రమత్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. భద్రకాళి చెరువు మత్తడి వైపు సైతం మరో బుంగ పడినట్లు సమాచారం. భద్రకాళి చెరువుకు పడిన గండిని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌పాషా సందర్శించి పరిశీలించారు. సమీప కాలనీలైన సరస్వతినగర్ కాపువాడ, పోతననగర్, వాసులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరళించాలని ఆదేశాలు జారి చేశారు.



# పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
వరదల కారణంగా మోరంచపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం మోరంచపల్లి గ్రామంలో కలెక్టర్, ఎమ్మెల్యే గండ్రతో కలిసి పర్యటించి గ్రామంలో చేపట్టిన సుదపాయాలను పరిశీలించారు. గ్రామస్థులకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు, వస్తువులు, వస్త్రాలు వెంటనే తెప్పించి సాయంత్రంలోగా అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థుల ఆధార్‌కార్డులు, ఓటర్ ఐడి, తదితర పత్రాలు వరదల్లో కొట్టుకుపోవడం వలన వాటికి నూతనంగా పొందుటకు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మోరంచపల్లిలో జరుగుతన్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి కలెక్టర్ గ్రామంలో పలుమార్లు ఫాగ్గింగ్ చేయాలని, వరద దుర్వాసన తొలగించేందుకు అవసరమైన రసాయనాలను తెప్పించి పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈపర్యటనలె కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర, గండ్ర జ్యోతి, డిఆర్‌డిఓ పురుషోత్తం, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, డిపిఓ ఆశలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలకు కేటాయించాలని మంత్రికి గ్రామస్థుల వినతి

**ఏటూర్‌నాగారం, జూలై 29, ప్రభాతవార్త:**
మండలంలోని బూటారం గ్రామస్థులు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు శనివారం వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులమైన మాకు వర్షాకాలం వచ్చిందంటే జంపన్నవాగు ఉధృతితో వరద నీరు మరియు గ్రామానికి రెండు వైపులా ఉన్న వర్రెలుతో మరియు మాటు కుంట చెరువు మత్తడితో వరద నీరు గ్రామాలల్లోకి ప్రవహిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మా గ్రామం ప్రమాదపుటంచులో ఉందని, ఎప్పుడు ఏం జరుగుతుందో ననే భయాందళనలో జీవిస్తున్నామని, మా గ్రామాన్ని అక్కడి నుండి పల్లె ప్రకృతి వనం బూటారం నందు గల ప్రభుత్వ భూమిలో మా కు ఇంటి స్థలాలు కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బూటారం గ్రామస్థులు పాల్గొన్నారు.